RNI NO: APTEL/25/A0108

www.mahinewsindia.com

# మహి న్యూస్

MAHI NEWS

Epaper: https://epaper.mahinewsindia.com

తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్,తెలంగాణ. సంపుటి : 02 సంచిక : 138, ఎడిటర్ : నీలి రామసుబ్బయ్య, పేజిలు : 8, వెల రూ. 2, /- మంగళవారం -18 - ఆగష్టు - 2026

published From :YSR Kadapa circulated by Kurnool I Anatapuram I Chittoor I East & West Godavari I Guntur I Krishna I Nellore I Srikakulam I Visakhapatnam I Vijayanagaram I Prakasham & Hyderabad & Telangana

విలేకరులు కావలెను

మహి న్యూస్

ఆంధ్రప్రదేశ్‌లో వెలువడుతున్న మహి న్యూస్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను. తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికి, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

-: సంప్రదించండి :-

9059585898

## స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే భారీ కుట్ర భగ్నం: అమిత్ షా



- ఐఎస్ఐ అండతో పనిచేస్తున్న షాజాద్ భట్టి ఉగ్ర నెట్‌వర్క్‌ను ధ్వంసం చేశామన్న అమిత్ షా
- స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే దాడుల కుట్రను భగ్నం చేశామన్న అమిత్ షా

## భారత్‌లో పుట్టిన ఫేక్ న్యూస్‌ను నమ్మి.. ఇజ్రాయెల్ ప్రధాని సంచలన ప్రకటన!



- నెతన్యాహు ప్రస్తావించిన ఇరాన్ అణుబాంబు వ్యాఖ్య ఫేక్
- భారత్‌కు చెందిన ఎక్స్ ఖాతాలో మొదలైన తప్పుడు పోస్టు
- ఇరాన్ కమాండర్ అలాంటి వ్యాఖ్య చేసినట్లు లేని ఆధారాలు
- తన ప్రసంగంలో ఆ సమాచారాన్ని ప్రస్తావించిన నెతన్యాహు
- ఫేక్ పోస్టును షేర్ చేసిన ఐరాస రాయబారి మైక్ వాల్ట్జ్

## కర్ణాటకకు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు.. విజయ్ ప్రభుత్వానికి ఊరట



- తమకు రావలసిన నీటి వాటా అందడం లేదని తమిళనాడు ప్రభుత్వం పిటిషన్
- ప్రస్తుతం 12,000 క్యూసెక్కులకు పైగా నీటిని విడుదల చేస్తున్నామని తెలిపిన కర్ణాటక

# టీచర్లకు న్యాయపరంగా అండగా ఉంటాం

## అది నేరమా?.. టీచర్ల సస్పెన్షన్‌పై వైఎస్ జగన్ ఫైర్!

- ★ టెట్ నుంచి మినహాయింపు కోరిన ఐదుగురు టీచర్లను సస్పెండ్ చేశారన్న జగన్
- ★ చంద్రబాబు ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం
- ★ ఇది కక్ష సాధింపు చర్యేనని సోషల్ మీడియాలో విమర్శలు
- ★ సస్పెన్షన్లు ఎత్తివేసి క్షమాపణ చెప్పాలని డిమాండ్



అమరావతి: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నుంచి మినహాయింపు కోరుతూ కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులను కలిసిన ఐదుగురు టీచర్లను సస్పెండ్ చేశారంటూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, ముఖ్యంగా ఉపాధ్యాయులపై మిగతా 2 లో



## 'దిమాగీ నక్సల్ పార్టీ'.. ఒక్క రోజులోనే 1.6 లక్షల ఫాలోవర్లు!

- 'దిమాగీ నక్సల్ పార్టీ' పేరుతో కొత్త ఇన్‌స్టాగ్రామ్ ఖాతా
- 24 గంటల్లోనే 1.6 లక్షలకు పైగా ఫాలోవర్లు
- ఖాతాలో ప్రస్తుతం 62 పోస్టులు
- ఖాతాను ఎవరు నిర్వహిస్తున్నారో లేని స్పష్టత
- ఈ నెలలోనే ప్రారంభమైన అకౌంట్



## రాహుల్ గాంధీ ఆస్తుల కేసులో కేంద్రానికి సుప్రీంకోర్టు కీలక ప్రశ్న.. లక్నో హైకోర్టు ఉత్తర్వులపై స్టే!

- రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తుల కేసు
- కేసులోని ఆరోపణలు అంత తీవ్రమైనవైతే సీబీఐ, ఈడీ ఇన్నాళ్లు ఎందుకు ఊరుకున్నాయన్న సుప్రీంకోర్టు
- కోర్టుల నుంచి ఆదేశాలు వచ్చేంత వరకు ఎందుకు వేచి చూశాయని ప్రశ్న



## భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలిగా పురందేశ్వరి.. కాషాయ దళం కొత్త టీమ్ ఇదే!

- భాజపా నూతన జాతీయ కార్యవర్గాన్ని ప్రకటన
- 13 మంది జాతీయ ఉపాధ్యక్షులతో పాటు వివిధ కీలక పదవులకు ఎంపిక చేసిన వారి జాబితాలను విడుదల
- మాజీ సీఎం వసుంధర రాజే సింధియా(రాజస్థాన్)తో పాటు తీరథ్ సింగ్ రావత్ (ఉత్తరాఖండ్)
- రామ్ మాధవ్ (ఢిల్లీ), బైజయంత్ జయ్ పాండా (ఒడిశా), రేఖా వర్మ, వర్షాబెన్ నరేంద్రభాయ్

## 148 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తి..

# ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం

## డీఎస్సీ పరీక్షను ఎంతో బాధ్యతాయుతంగా నిర్వహించాం

- ఏపీ అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్
- విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు విప్లవాత్మక మార్పులు తెచ్చామని వెల్లడి
- వైసీపీ ప్రభుత్వం ఉపాధ్యాయులకు మద్యం దుకాణాల వద్ద నిలబెట్టిందని మండిపాటు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనసభ వర్షాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. సభలో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... డీఎస్సీ నిర్వహణ, విద్యావ్యవస్థలో చేపట్టిన మిగతా 2 లో

# రేవంత్ ఇల్లు కూడా నిషేధిత జాబితాలో ఉంది

## సామాన్యుల పరిస్థితి ఏమిటన్న హరీశ్ రావు

- జాబితా నుంచి సీఎం ఇంటిని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణ
- నిషేధిత ఆస్తుల జాబితాపై విచారణ జరిపి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కూడా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉందని, దానిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు మిగతా 2 లో

# రాష్ట్రంలో నిరుద్యోగ యువకులను కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు

## సెప్టెంబర్ నెలలో శాసనసభ సమావేశాలను నిర్వహిస్తాం

- బోల్తా కొట్టిన బండిని పట్టాలెక్కించామని, ఇక పరుగెత్తించడమే మిగిలింది
- విడతల వారిగా ప్రభుత్వంలోని ఖాళీలన్నీ భర్తీ చేస్తాం
- ఒక్కటొక్కటిగా అన్ని సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతోంది
- రూ. 424 కోట్ల మేరకు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రైతులు, ఆడబిడ్డలు, నిరుద్యోగ యువకుల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోంది



హైదరాబాద్: రాష్ట్రంలో నిరుద్యోగ యువకులను కొందరు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హితవు పలికారు. మిగతా 2 లో



## 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు..

- ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హెచ్చరిక
- 22ఏ భూములపై పొంగులేటి కీలక ఆదేశాలు
- ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దని సూచన
- 22ఏలో ఉందని దరఖాస్తు తిరస్కరించొద్దని ఆదేశం



## బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం.. ఉత్తరాంధ్రకు అలర్ట్

- అల్పపీడనం నేడు వాయుగుండంగా బలపడే అవకాశం
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని హెచ్చరిక
- ఏపీలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు!

## పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించిన

### - అడిషనల్ కమిషనర్ కే.రాకేష్ చంద్ర



కడప మహి న్యూస్ అగష్టు 17.: కడప నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర మార్నింగ్ విజిట్‌లో భాగంగా నగరంలోని కొత్త బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్ల పరిశుభ్రత, చెత్త తొలగింపు, డ్రైనేజీ పరిసరాల శుభ్రత తదితర అంశాలను కూలంకుషంగా పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పారిశుద్ధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అనంతరం లింగంపల్లి హెడ్‌వాటర్ వర్క్స్ ప్రాంతాన్ని సందర్శించి, పెన్నా నదిలో నీటి ప్రవాహానికి ఏర్పాటు చేసిన తాత్కాలిక కట్టడాలు మరియు పరిసరాల



పరిస్థితిని పరిశీలించారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన అంశాలపై అధికారులతో సమీక్షించి, అవసరమైన మార్గదర్శకాలు జారీ చేశారు. "ప్రజల ఆరోగ్యం మరియు పరిశుభ్రతే మన ప్రథమ ప్రాధాన్యత" అని అన్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, అవసరమైన చర్యలను వెంటనే చేపట్టాలని సంబంధిత అధికారులను అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర ఆదేశించారు.

## గుంటూరు,గుంతకల్లు రైల్వే డబ్లింగ్, విద్యుద్దీకరణ పనులకు సంబంధించి భూసేకరణపై జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా పరిశీలన



డోన్, మహి న్యూస్, ఆగస్టు 17: గుంటూరు, గుంతకల్లు రైల్వే మార్గంలో 401.47 కిలోమీటర్ల మేర చేపడుతున్న డబ్లింగ్ మరియు విద్యుద్దీకరణ పనులకు సంబంధించి నంద్యాల జిల్లా డోన్ మండలం డోన్ గ్రామంలో భూసేకరణ చేసిన భూములను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పరిశీలించారు. సోమవారం డోన్ గ్రామంలో భూసేకరణ చేసిన ఎ.1.58 సెంట్ల భూమితోపాటు, దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు వారి స్వాధీనంలో ఉన్న మొత్తం ఎ.3.38 సెంట్ల భూమి మరియు రహదారిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ పరిశీలనలో డోన్ రెవెన్యూ డివిజనల్ అధికారి పీవీ నరసింహారావు, దక్షిణ మధ్య రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) తరపున సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శ్రీ ఆనంద్, డోన్ తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు. సదరు భూమిలో ఉన్న రహదారిని సమీపంలోని పరిశ్రమల వారు వినియోగించుకునేలా పరిశ్రమల ప్రతినిధులు మరియు దక్షిణ మధ్య రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శ్రీ ఆనంద్ అంగీకరించారు. ఈ నేపథ్యంలో పరిశ్రమల అవసరాల కోసం ప్రత్యామ్నాయ రహదారి నిర్మాణానికి భూసేకరణ చేయాలని ప్రతిపాదించిన ఎ.2.32 సెంట్ల భూమిని భూసేకరణ ప్రక్రియ నుంచి ఉపసంహరించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. పరిశ్రమలకు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా, అందుబాటులో ఉన్న రహదారిని సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## కలెక్టర్ రాజకుమారి గణియా ని మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ దండే వెంకట నరేష్



నంద్యాల, మహి న్యూస్, ఆగస్టు 17: నంద్యాల జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా వారిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పనితీరు, పిల్లల సంరక్షణ, రక్షణ, పునరావాసం, విద్య, భద్రత తదితర అంశాలపై చర్చించారు. ముఖ్యంగా జువెనైల్ జస్టిస్ యాక్ట్ పరిధిలో పిల్లల సంక్షేమం కోసం చేపట్టాల్సిన చర్యలు, సంబంధిత శాఖల మధ్య సమన్వయం, పిల్లలకు అందాల్సిన రక్షణ మరియు పునరావాస సేవలపై తెలియజేశారు. బాలల హక్కుల పరిరక్షణలో జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ, డీసీపీయూ, చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్స్ తదితర విభాగాల సమన్వయం ఎంతైనా అవసరమని తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించిన బాధ్యతలను చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా, పిల్లల ఉత్తమ ప్రయోజనాలను ప్రధానంగా తీసుకుని నిర్వహించేందుకు కృషి చేస్తానని చైర్‌పర్సన్ దండే వెంకట నరేష్ జిల్లా కలెక్టర్ కి తెలిపారు. జిల్లాలో సంరక్షణ మరియు రక్షణ అవసరమైన ప్రతి చిన్నారికి అవసరమైన సహాయం, భద్రత, విద్య, కౌన్సెలింగ్, పునరావాసం వంటి సేవలు సమర్థవంతంగా అందేలా సంబంధిత శాఖలతో సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వం మరియు సహకారం కోరినట్లు చైర్‌పర్సన్ తెలిపారు.

## వార్తల్లో వేగం కంటే.. వాస్తవాలకే పెద్దపీట

### విలువలతో కూడిన జర్నలిజమే సమాజానికి రక్ష

### ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 70వ ఆవిర్భావ దినోత్సవం

అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి ఆగస్టు 17: వార్తల ప్రసారంలో వేగం కంటే వాస్తవాలకే జర్నలిస్టులు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని చింతపల్లి తహసీల్దార్ హనుమంతు త్రివేణి అన్నారు. చింతపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు దేశెట్టి సత్యనారాయణ (సతీష్) ఆధ్వర్యంలో సోమవారం ఏపీయూడబ్ల్యూజే 70వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తహసీల్దార్.. సీనియర్ పాత్రికేయులు సుబ్రహ్మణ్యంతో కలిసి యూనియన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా అమరావతి జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహసీల్దార్ త్రివేణి మాట్లాడుతూ.. సమాజంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా, ప్రజలను చైతన్యపరచడంతో పాటు వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తోందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, సాహసోపేతంగా పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలు అభినందనీయమని కొనియాడారు. విలువలతో కూడిన జర్నలిజాన్ని ప్రజలకు అందిస్తూ, కేవలం సత్యాలనే పత్రికల్లో ప్రచురించాలన్నారు. సామాజిక బాధ్యత, స్పృహతో కథనాలు రాసే పాత్రికేయులకు సమాజంలో ఎప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న హెల్త్ స్కీమ్, అక్రిడిటేషన్ సౌకర్యాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉండి, ఇళ్ల స్థలాలు లేని అర్హులైన జర్నలిస్టులు గ్రామ సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకుంటే.. నిబంధనల ప్రకారం వాటిని పరిశీలించి ఇళ్ల స్థలాలు మంజూరు చేసేందుకు తనవంతు పూర్తి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. సీనియర్ పాత్రికేయులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఎట్టి పరిస్థితుల్లోనూ వృత్తి నిబద్ధతను విస్మరించకూడదన్నారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, ప్రజలకు ఉపయోగపడే కథనాలు రాస్తూ సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని సూచించారు. అనంతరం తహసీల్దార్ త్రివేణి, సీనియర్ జర్నలిస్ట్ సుబ్రహ్మణ్యంలను ప్రెస్‌క్లబ్ ప్రతినిధులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి వి.జె.దయానంద్, చింతపల్లి ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎస్.వనరాజు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల జిల్లా, అగష్టు 17, : ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 41 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక నుండి అన్ని ఫైల్స్ ఈ ఆఫీసు ద్వారా మాత్రమే పంపాలని జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు బి. ఎస్. లత, బి. రాజు గౌడ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్, సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు పూర్తిస్థాయి శ్రద్ధ తీసుకోండి



నంద్యాల, మహి న్యూస్, ఆగస్టు 17 :- రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రజల నుంచి అందుతున్న వినతులను సకాలంలో, నాణ్యతతో సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ జి. రాజ కుమారి గణియా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ( గ్రా+గా) అనంతరం వివిధ శాఖల పనితీరుపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల నుంచి అందుతున్న ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సమస్యకు సంబంధించిన వాస్తవాలను నిర్ధారించి తీసుకున్న చర్యలను ఎండార్స్‌మెంట్ లో స్పష్టంగా తెలపాలన్నారు. నిర్దేశిత గడువులోగా నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వానికి తావు లేకుండా ప్రతి అర్జీపై బాధ్యతతో స్పందించాలని అధికారులను ఆదేశించారు. ఈ దరఖాస్తులు ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉండకుండా వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి వారికి సరైన పరిష్కారం చూపాలి అన్నారు. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ లో భాగంగా



పిజిఆర్ఎస్పై పైన ప్రజలకు నమ్మకం కలిగేలా చూడాలన్నారు. అలాగే అధికారుల లాగిన్‌లో ఇంకా పరిశీలించని దరఖాస్తులను పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిశీలించి పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధుల ద్వారా అందుతున్న వినతులపైనా ప్రత్యేక దృష్టి సారించి, సత్వర పరిష్కారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా 167 దరఖాస్తుల స్వీకరణ

భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ క్లినిక్‌లు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామస్థాయిలోనే భూ సమస్యలను పరిశీలించి వేగవంతంగా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతోందన్నారు. రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా మొత్తం 167 దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు. వాటిలో రెవెన్యూ, స్వర్ణ గ్రామ/వార్డులకు సంబంధించినవి 6, అడంగల్ సవరణలకు సంబంధించినవి 8, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి 6, అసైన్డ్ భూములు, భూ ఆక్రమణలకు సంబంధించినవి 61, రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్‌ఓఆర్ అంశాలకు సంబంధించినవి 43, సర్వే, రీ-సర్వేలకు సంబంధించినవి 34, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి 9 దరఖాస్తులు ఉన్నట్లు కలెక్టర్ వివరించారు..వన్ మంత్ ఫోర్ విజిట్స్ కార్యక్రమాన్ని నందికొట్కూరు నియోజకవర్గం లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు..

### పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని ప్రజా సమస్యలు

1) గోస్పాడు మండలం, తెల్లపూరి గ్రామానికి పాశం వెంకటయ్య వృద్ధాప్య పింఛను మంజూరు చేయించగలరని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు. 2) దొర్నిపాడు మండలం, చాకరాజువేముల గ్రామానికి చెందిన వి.లక్ష్మీదేవికి అన్ని అర్హతలు ఉన్నప్పటికీ రైతు భరోసా పథకం క్రింద జమ అయ్యే నగదు జమ కాలేదని తగు చేయగలరని కోరుతూ జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు 3) నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఎస్.పి.వై రెడ్డి మోడల్ కాలనీ, క్రాంతి నగర్, బొమ్మలసత్రం నివాసితులకు త్రాగు నీటి కొరత వల్ల చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, మంచినీటి సదుపాయం పునరుద్ధరించగలరని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు.

## ఆగస్టు 17న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల నిరసనలు..

## 12 డిమాండ్లతో కేంద్రానికి బీఎంఎస్ వినతి




తెలంగాణ,ఆగస్టు 17 రిపోర్టర్.: కార్మికులు, ఉద్యోగులు, పెన్షనర్లు స్కీమ్ వర్కర్లు, అసంఘటిత రంగ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 17, 2026న దేశవ్యాప్తంగా నిరస నలు చేపట్టాలని భారతీయ మజ్దూర్ సంఘ్ కేంద్ర కార్యని ర్వాహక కమిటీ పిలుపుని చ్చింది. దేశంలోని అన్ని రాష్ట్ర యూనిట్లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశించింది. ఈ కార్యక్రమంలో భాగంగా న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆగస్టు 17న ఉదయం 11 గంటలకు భారీ ధర్నా, ప్రదర్శన నిర్వహించనున్నట్లు బీఎంఎస్ తెలిపింది. వివిధ రంగాలకు చెందిన బీఎంఎస్ అనుబంధ కార్మిక సంఘాలు, ఫెడరేషన్ల ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు పేర్కొంది.జిల్లా కేంద్రాల్లోనూ నిరసనలు2026 ప్రజులైలో రాంచీలో జరిగిన బీఎంఎస్ కేంద్ర కార్యనిర్వాహక కమిటీ సమావేశంలో దేశంలోని 28 రాష్ట్ర యూనిట్లు, 42 పారి శ్రామిక ఫెడరేషన్లకు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించినట్లు బీఎంఎస్ వెల్లడించింది. జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించి.. కార్మికుల సమస్య లపై ప్రధానమంత్రి, ఆర్థిక మంత్రి, కార్మిక శాఖ మంత్రులకు వినతిప త్రాలు సమర్పించాలని నిర్ణయిం చింది,బీఎంఎస్ ప్రధాన డిమాం డ్లు ఇవే.బీఎంఎస్ తన నిరసన కార్యక్రమంలో మొత్తం 12 ప్రధాన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందుంచింది. ఈపీఎస్ -95 కనీస పెన్షన్‌ను నెలకు రూ.7,500కు పెంచాలి. దానికి వేరియబుల్ డియర్‌నెస్ అలవెన్స్ ను అనుసంధానించ డంతో పాటు ఆయుష్మాన్ భారత్ పథకం పరిధిలోకి తీసు కురావాలి.ఈఎస్ఐ వేతన పరిమితిని రూ.21,000 నుంచి రూ.42,000కు పెంచాలి. ఈపీఎఫ్ వేతన పరిమితిని రూ.15,000 నుంచి రూ. 30,000కు పెంచాలి.కొత్త కార్మిక చట్టాలకు అనుగుణంగా పూర్తి వేతనంపై బోనస్ అమలు చేయడంతో పాటు బోనస్ లెక్కింపు పరిమితిని రూ.7,000 కు మించి పెంచాలి.గ్రాట్యుటీని 15 రోజుల వేతనం నుంచి 30 రోజుల వేతనానికి పెంచి, ఎలాంటి గరిష్ఠ పరిమితి లేకుండా అమలు చేయాలి. శాస్త్రీయ విధానంతో పాటు ద్రవ్యోల్బణానికి అనుసంధాన మైన కనీస వేతన సూత్రాన్ని అమలు చేయాలి.అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఎన్‌హెచ్ఎం తదితర పథకాల కింద పనిచేస్తున్న స్కీమ్ వర్కర్ల గౌరవ వేతనాలను పెంచాలి. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగు లందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి. కార్మికుల వేతనాలను దుర్విని యోగం చేసే కాంట్రాక్టర్లు,మానవ వనరుల ఏజెన్సీలపై కఠిన చర్య లు తీసుకోవాలి.ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని అమలు చేయాలి.ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఖాళీగా ఉన్న అన్ని ఉద్యోగాలను వీలై నంత త్వరగా భర్తీ చేయాలి. భారత కార్మిక సదస్సును వెంటనే నిర్వహించి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. కార్మిక చట్టాల్లోని కొన్ని నిబంధన లపై వ్యతిరేకతకొత్త కార్మిక చట్టా ల్లోని కొన్ని నిబంధనలపై బీఎంఎస్ తన అభ్యంతరాలను మరోసారి స్పష్టం చేసింది. ముఖ్యంగా ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్, ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్ లోని కొన్ని అంశాలు కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సామాజిక రక్షణను బలహీనపరుస్తాయని బీఎంఎస్ అభిప్రాయపడింది. ఈ అంశాలపై కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ ట్రేడ్ యూనియన్లతో అధికారికంగా చర్చలు జరిపి, కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అవసర మైన సవరణలు చేయాలని బీఎంఎస్ డిమాండ్ చేసింది. స్కీమ్ వర్కర్' విధానాన్ని పునఃపరిశీలించాలిఅంగన్ వాడీ,ఆశా,మధ్యాహ్న భోజనం, ఎన్‌హెచ్ఎం తదితర పథకాల్లో పనిచేస్తున్న వారిని 'స్కీమ్ వర్కర్లు'గా మాత్రమే పరిగణించే విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునఃపరిశీలించా లని బీఎంఎస్ కోరింది.

1975 అక్టోబర్‌లో ప్రారంభమైన అంగన్ వాడీ కార్యక్రమం దాదాపు అర్థ శతాబ్దంగా కొనసాగుతున్నప్ప టికీ, అందులో పనిచేస్తున్న వారు చాలా సందర్భాల్లో రోజుకు 10 నుంచి 12 గంటలు లేదా అంతకంటే ఎక్కువ సమయం విధులు నిర్వహిస్తు న్నారని బీఎంఎస్ పేర్కొంది. అయినప్పటికీ వారికి రెగ్యులర్ ఉద్యోగుల హోదా లేకపోవడం తో పాటు కార్మిక చట్టాలు, సామాజిక భద్రతా వ్యవస్థల నుంచి తగిన రక్షణ లభించడం లేదని తెలిపింది. దేశవ్యాప్తంగా ఉన్న కోటి మందికి పైగా స్కీమ్ వర్కర్ల భవిష్యత్తుపై కేంద్ర కార్మిక సంఘాలతో చర్చలు జరిపి, భారతదేశ పరిస్థితులు, మారు తున్న పనివిధానాలకు అనుగు ణంగా కొత్త జాతీయ విధానాన్ని రూపొందించాలని బీఎంఎస్ డిమాండ్ చేసింది.భారీగా తరలిరావాలని పిలుపుకార్మికు లు,ఉద్యోగులు,పెన్షనర్లు,బ్యాంకు ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మి కులు, స్కీమ్ వర్కర్లు, అసంఘ టిత రంగ కార్మికులు సహా అన్ని వర్గాల వారు ఆగస్టు 17న జరిగే దేశవ్యాప్త నిరసనల్లో పెద్ద సంఖ్య లో పాల్గొనాలని బీఎంఎస్ పిలు పునిచ్చింది. కార్మికుల గౌరవం, సామాజిక భద్రత, న్యాయమైన వేతనాలు, ఉద్యోగ భద్రత, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఈ ఉద్యమాన్ని చేపడుతున్నా మని బీఎంఎస్ స్పష్టం చేసింది.

## ఖర్గేపై కుల వివక్షకు నిరసనగా భారీ ర్యాలీ

### అంటరానితనాన్ని ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### గద్దల రమేష్

### కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్

భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 17: కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే పట్ల కుల వివక్ష, అంటరానితన ఘటనను నిరసిస్తు రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆదేశం సారంగా భద్రాద్రి జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో కొత్తగూడెం బస్టాండ్ అమరవీరుల స్తూపం నుండి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు సోమవారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ రాంలీలా మైదానంలో ఖర్గే ప్రసంగించిన వేదికను అనంతరం 'శుద్ధీకరణ' పేరుతో హవన్ నిర్వహించడం రాంసేన ముసుగులో బీజేపీ శక్తులు చేస్తున్న కుల, మతపర మైన రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ఈ ఘటనను సామాజిక సమానత్వానికి, రాజ్యాంగ విలువలకు విరుద్ధమైన చర్య అని, ఒక దళిత నాయకుడు దేశంలోని అత్యున్నత ప్రజాస్వామ్య వేదికల్లో ఒకటైన రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఆయన ప్రసంగించిన వేదికను శుద్ధి చేయడం ద్వారా అంటరానితన భావజాలాన్ని ప్రోత్సహించే ప్రయత్నం జరిగిందని వారు ఆరోపించారు..

### చర్యలు తీసుకునే వరకు పోరాటం

కుల వివక్షకు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్సీ సెల్



నాయకులు డిమాండ్ చేశారు. బాధ్యులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వారిపై రాజ్య ద్రోహం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

### రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి

దేశంలో కులం, మతం, ప్రాంతం ఆధారంగా ఎవరినీ అవమానించకూడదని, ప్రతి పౌరుడికి సమాన గౌరవం కల్పించాలన్న రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, అంటరానితనం వంటి వివక్షకు వ్యతిరేకంగా సామాజిక చైతన్యం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఖర్గేపై జరిగిన ఈ ఈ ఘటనను కేవలం రాజకీయ వివాదంగా కాకుండా సామాజిక సమానత్వం, దళితుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశంగా చూడాలని, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

### నిరసన ధర్నాకు ఎమ్మెల్యే కూనంనేని సంఘీభావం

ఖర్గేపై కుల వివక్షకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా నిరసన ధర్నాకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మేయర్ మూడ్ గణేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా సంఘీభావం తెలిపారు. కుల, మత వివక్ష రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని కూనంనేని అన్నారు. ఖర్గే ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళితుల ఆత్మగౌరవం, సామాజిక సమానత్వం కోసం జరిగే పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఒక్కసారి ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ చైర్మన్ గడ్డం రాజశేఖర్, స్టేట్ జనరల్ సెక్రెటరీ కిరణ్ కుమార్, కార్పొరేటర్ కేకే శ్రీను, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ ఆంతోటి పాల్, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు కల్లెపల్లె చంద్రశేఖర్, వైస్ చైర్మన్, పడిసిరి శ్రీనివాస్, జాడి శ్రీనివాస్,ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీలు, మోదుగు రామకృష్ణ, దార చిరంజీవి, సంపత్ కుమార్, బత్తినేని జనరల్ సెక్రెటరీలు దీపంగి వెంకటరమణ,రాజశేఖర్, భారతి, జయమ్మ, జిల్లా కార్యదర్శి పుల్లూరి కుమార్,పినపాక నియోజకవర్గం అధ్యక్షులు, కొట్టే అనిల్ కుమార్ పాల్వంచ టౌన్ అధ్యక్షులు, మహిళ టౌన్ అధ్యక్షురాలు రాణి సదాశివ, మండల అధ్యక్షులు ఇందు కుమార్, పడుతుర్ రవి, పాలకుర్తి రవి, మచ్చ రాజా, మంద బాబు,తదితరులు పాల్గొన్నారు.

# టీవీ యాడ్స్‌పై 12 నిమిషాల పరిమితి ఎత్తివేత.. కేంద్రం కీలక నిర్ణయం

- టీవీ ఛానెళ్ల ప్రకటనలపై 12 నిమిషాల పరిమితిని ఎత్తివేసిన కేంద్రం
- పోటీని ప్రోత్సహించి వ్యాపార సౌలభ్యం పెంచడమే లక్ష్యమని వెల్లడి
- 2006లో తెచ్చిన ఈ నిబంధన ప్రస్తుత పరిస్థితులకు సరిపోదని స్పష్టీకరణ
- డిజిటల్ మీడియాతో సమాన పోటీ కల్పించేందుకే ఈ నిర్ణయమని మంత్రిత్వ శాఖ వివరణ
- గేజెట్ నోటిఫికేషన్ విడుదలైన నాటి నుంచి ఈ మార్పులు అమల్లోకి రానున్నాయి



టెలివిజన్ ఛానెళ్ల ప్రసారాల్లో ప్రకటనల సమయంపై ఉన్న కీలక నిబంధనను కేంద్ర ప్రభుత్వం తొలగించింది. గంటకు 12 నిమిషాలు మాత్రమే ప్రకటనలు ప్రసారం చేయాలన్న పరిమితిని ఎత్తివేస్తూ శుక్రవారం నిర్ణయం తీసుకుంది. టీవీ, డిజిటల్ మీడియా మధ్య సమాన పోటీని ప్రోత్సహించడం, వ్యాపార సౌలభ్యాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నట్లు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. 1994 నాటి కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్ నిబంధనల కింద 2006లో ఈ 12 నిమిషాల ప్రకటనల పరిమితిని ప్రవేశపెట్టారు. అయితే, అప్పటి నుంచి ఇప్పటివరకు టీవీ ప్రసార రంగంలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయని మంత్రిత్వ శాఖ వివరించింది. 2006లో దేశంలో కేవలం 62 టీవీ ఛానెళ్లు మాత్రమే ఉండగా, ప్రస్తుతం వాటి సంఖ్య 900కు పైగా ఉందని గుర్తు చేసింది. ఆ రోజుల్లో అనలాగ్ పద్ధతిలో ఉన్న కేబుల్ టీవీ ప్రసారాల వల్ల ఛానెళ్ల సంఖ్య పరిమితంగా ఉండేది. కానీ, ఇప్పుడు కేబుల్ టీవీ రంగం పూర్తిగా డిజిటలైజ్ అయింది. డీటీహెచ్, కేబుల్ టీవీ, ఐపీటీవీ వంటి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు 300 నుంచి 500కు పైగా ఛానెళ్లను అందిస్తూ ప్రేక్షకులకు విస్తృత ఎంపికలు కల్పిస్తున్నాయి. దీనివల్ల మార్కెట్‌లో పోటీతత్వం గణనీయంగా పెరిగిందని ప్రభుత్వం పేర్కొంది. భారత్‌లో టీవీ రంగం 'పే' లేదా 'ఫ్రీ-టు-ఎయిర్' ఛానెల్ అనే దానితో సంబంధం లేకుండా ప్రకటనల ఆదాయంపైనే ఎక్కువగా ఆధారపడి ఉంది. మరోవైపు, డిజిటల్ మీడియా, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో ప్రకటనలపై ఎలాంటి కాలపరిమితి నిబంధన లేదు. ఈ అసమాన పోటీ వాతావరణాన్ని సరిదిద్దేందుకే టీవీ ఛానెళ్లకు కూడా ఈ పరిమితిని తొలగించాలని నిర్ణయించినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్ నిబంధనలు-1994కు అవసరమైన సవరణలు చేసి, గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో పేర్కొంది.

## చిన్న గదిని పెద్దదిగా మార్చే టెక్నిక్..
# ఫర్నిచర్ ఇలా ఎంచుకుంటే చాలు!



- చిన్న గదులు విశాలంగా కనిపించాలంటే ఫర్నిచర్ ఎంపిక కీలకం
- నేలకు ఆనకుండా, కాళ్లున్న సోఫాలు, కుర్చీలు ఎంచుకోవాలి
- గ్లాస్ లేదా అద్దాల టేబుల్స్ వాడితే గది మరింత ఓపెన్‌గా కనిపిస్తుంది
- ఫర్నిచర్ ముందు కాళ్ల కిందకు వచ్చేలా పెద్ద రగ్గులు వాడాలి
- పైకప్పు ఎత్తుగా అనిపించేందుకు పొడవాటి కర్టెన్లు, ల్యాంప్స్ ఉపయోగించాలి

నగరాల్లో ఇరుకైన ఇళ్లలో నివసించే వారికి లివింగ్ రూం చిన్నగా ఉందనే భావన సర్వసాధారణం. అయితే, కొన్ని తెలివైన ఫర్నిచర్ ఎంపికలతో ఆ చిన్న గదినే విశాలంగా, స్టైలిష్‌గా మార్చుకోవచ్చని ఇంటీరియర్ డిజైనర్లు చెబుతున్నారు. ఫర్నిచర్ కొనేటప్పుడు ఒకే ఒక్క సింపుల్ టెక్నిక్ పాటిస్తే చాలు. నేరుగా నేలపై ఆనుకుని ఉండే సోఫాలు, కుర్చీలకు బదులుగా... కనీసం 4-5 అంగుళాల ఎత్తైన కాళ్లు ఉన్న ఫర్నిచర్‌ను ఎంచుకోవడమే ఆ రహస్యం. ఫర్నిచర్ కింద, చుట్టూ నేల కనిపించడం వల్ల గదిలో ఎక్కువ ఫ్లోర్ స్పేస్ ఉన్న భ్రమ కలుగుతుందని నిపుణులు వివరిస్తున్నారు. ఇది గదిని తేలికగా, ఓపెన్‌గా మార్చేస్తుంది. అదే సోఫాకు అంచులు (స్కర్ట్స్) ఉండటం, నేలను పూర్తిగా కప్పేసే ఫర్నిచర్ వాడటం వల్ల గది మరింత ఇరుకుగా, బరువుగా కనిపిస్తుంది. కాళ్లున్న ఫర్నిచర్‌తో పాటు గ్లాస్ లేదా అద్దాల సైడ్ టేబుల్స్ వాడితే గది మరింత ఓపెన్‌గా, ఆహ్లాదకరంగా అనిపిస్తుంది. ఫర్నిచర్ ఎంపికతో పాటు దాని అమరిక కూడా చాలా ముఖ్యం. గదిని మొత్తం ఆక్రమించే భారీ సెక్షనల్ సోఫాకు బదులుగా, కాళ్లున్న ఎల్-ఆకారపు సోఫాను ఎంచుకోవడం మేలు. గదిని కుర్చీలతో నింపేయకుండా, అవసరమైన కొన్ని మల్టీ-ఫంక్షనల్ వస్తువులతో సర్దుకోవడం మంచిది. వీటితో పాటు మరికొన్ని చిట్కాలు కూడా గదిని విశాలంగా చూపడానికి సహాయపడతాయి. గదిలో పరిచే కార్పెట్ (తివాచీ) చిన్నగా కాకుండా, సోఫా, కుర్చీల ముందు కాళ్ల కిందకు సరిపోయేంత పెద్దదిగా ఉండాలి. ముదురు రంగులకు బదులుగా లేత రంగులు, గదిలోకి వెలుతురును ప్రతిబింబించే అద్దాలు, తేలికపాటి కర్టెన్లు వాడాలి. గది ఎత్తుగా కనిపించడానికి ఫ్లోర్ నుంచి సీలింగ్ వరకు ఉండే కర్టెన్లు, పొడవాటి ల్యాంప్స్, నిలువుగా ఉండే వాల్ ఆర్ట్ వంటివి ఉపయోగపడతాయి. ఈ చిన్న చిన్న మార్పుల ద్వారా గది అసలు సైజును మార్చకుండానే... దానిని ఎంతో విశాలంగా, ఆకర్షణీయంగా మార్చుకోవచ్చు.

# మీ ఇంటి బాల్కనీలోనే పండ్ల తోట.. ఇలా చేయండి!

- కుండీల్లో సులభంగా పెంచగలిగే పండ్ల మొక్కలు
- తక్కువ శ్రమ, నీటితోనే మంచి దిగుబడి
- జామ, దానిమ్మ వంటివి బాల్కనీలకు అనువైనవి
- కొన్ని నెలల్లోనే ఫలాలనిచ్చే స్ట్రాబెర్రీ మొక్కలు
- ఇంటిపట్టునే తాజా పండ్లు పొందే అవకాశం



ఇంట్లో పండించిన తాజా పండ్లను తినాలని చాలామందికి ఉంటుంది. కానీ, నగరాల్లో స్థలం లేకపోవడం, సమయం కేటాయించలేకపోవడం వంటి కారణాలతో చాలామంది ఆసక్తి ఉన్నా వెనకడుగు వేస్తుంటారు. అలాంటి వారి కోసం, తక్కువ శ్రమతో, చిన్న కుండీల్లోనే పెంచుకోగలిగే కొన్ని పండ్ల మొక్కలు అందుబాటులో ఉన్నాయి. వీటి సంరక్షణకు ఎక్కువ సమయం కేటాయించకపోయినా, అప్పుడప్పుడు నీళ్లు పోయడం మర్చిపోయినా ఇవి తట్టుకుని నిలబడతాయి. ఈ మేరకు టైమ్స్ ఆఫ్ ఇండియా ఒక కథనాన్ని ప్రచురించింది. బాల్కనీలు లేదా పరిమిత స్థలంలో పెంచుకునేందుకు అనువైన ఆ 5 మొక్కలేంటో ఇప్పుడు చూద్దాం.



జామ : ఈ జాబితాలో మొదటిది జామ మొక్క. ఇది ఎలాంటి నేలలోనైనా సులభంగా పెరుగుతుంది. అప్పుడప్పుడు నీళ్లు పోయడం మర్చిపోయినా తట్టుకుంటుంది. చీడపీడల బెడద కూడా తక్కువే. కనీసం ఒక అడుగు వ్యాసం ఉన్న కుండీలో నాటితే, ఒకటి లేదా రెండేళ్లలోనే ఫలాలను ఇవ్వడం ప్రారంభిస్తుంది.

స్ట్రాబెర్రీ : వీలైనంత త్వరగా ఫలితాలు కావాలనుకునే వారికి స్ట్రాబెర్రీ ఉత్తమ ఎంపిక. నాటిన కొన్ని నెలల్లోనే తియ్యని పండ్లను అందిస్తుంది. దీనికి ఎక్కువ స్థలం కూడా అవసరం లేదు. వేలాడే కుండీలు లేదా చిన్నపాటి టబ్బుల్లో కూడా వీటిని సులువుగా పెంచుకోవచ్చు.

అంజీర్ : అంజీర్ మొక్కకు కూడా పెద్దగా శ్రద్ధ అవసరం లేదు. ఎండ తగిలే బాల్కనీలో పెడితే చాలు. దీనికి స్వీయ పరాగ సంపర్కం జరుగుతుంది కాబట్టి, ఫలాల కోసం మరో మొక్క అవసరం లేదు. కాకపోతే, క్రమం తప్పకుండా కొమ్మలను కత్తిరించడం అవసరం.

దానిమ్మ : దానిమ్మ మొక్క వేర్లు లోతుగా వెళ్లవు. అందుకే కుండీల్లో పెంచడానికి ఇది చక్కగా సరిపోతుంది. ఇది కూడా స్వీయ పరాగ సంపర్కం చేసుకుంటుంది. పండ్లు రాకముందు పూచే అందమైన నారింజ రంగు పూలు బాల్కనీకి ప్రత్యేక ఆకర్షణ ఇస్తాయి.

మల్బరీ : మల్బరీ మొక్క చాలా వేగంగా పెరుగుతుంది. ఎలాంటి వాతావరణంలోనైనా తట్టుకుని నిలబడుతుంది. కుండీల్లో పెంచేటప్పుడు కొమ్మలను తరచూ కత్తిరిస్తూ ఉంటే, మొక్క అదుపులో ఉంటుంది. ఒకసారి పెరగడం మొదలైతే, మంచి దిగుబడిని ఇస్తుంది.

అయితే, ఈ మొక్కల పెరుగుదల, కాపు అనేవి వాతావరణం, కుండీ సైజు, తీసుకునే సంరక్షణపై ఆధారపడి ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు. మీ ప్రాంతానికి ఏ రకం మొక్కలు సరిపోతాయో తెలుసుకోవాలంటే స్థానిక నర్సరీ లేదా ఉద్యానవన నిపుణులను సంప్రదించడం ఉత్తమం. కాస్త ఆసక్తి ఉంటే చాలు... మీ ఇంటి బాల్కనీలోనే తాజా పండ్లను ఆస్వాదించవచ్చు.

# ఇరాన్‌కు 2 టన్నుల బంగారం..
## యూఏఈ సంచలన నిర్ణయం వెనుక కారణమేంటి?

- పశ్చిమాసియా ఉద్రిక్తతల నడుమ యూఏఈ సంచలన నిర్ణయం
- ఇరాన్‌కు 2 టన్నుల బంగారం, బిలియన్ల కొద్దీ నిధులు విడుదల చేసినట్లు కథనాలు
- దాడుల నుంచి రక్షణ పొందేందుకే ఈ నిర్ణయమన్న విశ్లేషణలు
- అబుదాబి నుంచి టెహ్రాన్‌కు ప్రత్యేక విమానాలు వెళ్లినట్లు నిర్ధారణ
- ఆరోపణలను గతంలోనే ఖండించిన యూఏఈ ప్రభుత్వం



పశ్చిమాసియాలో ఇరాన్.. అమెరికా-ఇజ్రాయెల్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు సంచలనం సృష్టిస్తున్నాయి. భవిష్యత్తులో జరగబోయే దాడుల నుంచి తమ దేశాన్ని రక్షించుకునేందుకు, తమ బ్యాంకుల్లో స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులను యూఏఈ విడుదల చేసిందని ఈ కథనాల సారాంశం. వివరాల ప్రకారం, యూఏఈ సుమారు 2 టన్నుల బంగారం, బిలియన్ల డాలర్ల విలువైన నిధులను ప్రత్యేక విమానాల్లో ఇరాన్‌కు పంపినట్లు తెలుస్తోంది. ఆగస్టు 11, 12 తేదీల్లో అబుదాబి నుంచి కొన్ని రాయల్ జెట్ విమానాలు ఇరాన్‌లోని మెహ్రాబాద్, పయామ్ విమానాశ్రయాలకు చేరుకొని, కొద్దిసేపటికే తిరిగి వెళ్లాయని ఏవియేషన్ వర్గాలు ధ్రువీకరించాయి. ఈ విమానాల్లోనే బంగారం, నగదు తరలించి ఉంటారని అంచనా వేస్తున్నారు. ఈ బంగారం విలువ సుమారు 283 మిలియన్ డాలర్ల వరకు ఉండొచ్చని సమాచారం. పశ్చిమాసియాలో ఘర్షణ వాతావరణం ఏర్పడితే, తమ భూభాగంపై ఇరాన్ ఎలాంటి దాడులకు పాల్పడకుండా స్పష్టమైన హామీ పొందేందుకే యూఏఈ ఈ చర్యకు దిగినట్లు అంతర్జాతీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తీవ్రమైన ఆర్థిక ఆంక్షలతో సతమతమవుతున్న ఇరాన్‌కు ఈ నిధుల విడుదల పెద్ద ఉపశమనం కలిగిస్తుంది. అయితే, ఈ వార్తలపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. తమ దేశంలోని ఇరాన్ ఆస్తులను విడుదల చేస్తున్నట్లు వస్తున్న వార్తలను యూఏఈ విదేశాంగ శాఖ గతంలోనే ఖండించింది. విమానాలు ప్రయాణించిన మాట వాస్తవమే అయినా, వాటిలో బంగారం, నగదు తరలించారనడానికి కచ్చితమైన ఆధారాలు ఇంకా బయటకు రాలేదు. ఏది ఏమైనప్పటికీ, ఈ 'రెండు టన్నుల బంగారం' వ్యవహారం ప్రస్తుతం పశ్చిమాసియా దౌత్య వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# ఆదిత్య-ఎల్1 అద్భుత పరిశోధన..
## సూర్యుడి అతిపెద్ద రహస్యంపై కీలక ఆధారాలు!

- సూర్యుడి కరోనా వేడి రహస్యంపై కీలక ఆధారాలు సేకరించిన ఆదిత్య ఎల్1
- భారత్ తొలి సోలార్ మిషన్ పరిశోధనలో వెల్లడైన కొత్త విషయాలు
- ఉపరితలం కన్నా వాతావరణం కొన్ని మిలియన్ డిగ్రీలు వేడిగా ఉండటానికి కారణాలపై అధ్యయనం
- సౌర తుఫాన్ల తర్వాత శక్తి ఎలా భర్తీ అవుతుందో వివరించిన భారత శాస్త్రవేత్తలు
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ పరిశోధకుల అధ్యయనంలో వెల్లడి

భారత అంతరిక్ష పరిశోధనలో ప్రతిష్ఠాత్మకమైన ఆదిత్య-ఎల్1 సౌర యాత్ర అద్భుతమైన ఫలితాలను అందిస్తోంది. సూర్యుడికి సంబంధించి దశాబ్దాలుగా అంతుచిక్కని ఓ అతిపెద్ద రహస్యాన్ని ఛేదించే దిశగా కీలక సమాచారాన్ని భారత శాస్త్రవేత్తలు కనుగొన్నారు. సూర్యుడి ఉపరితలం కన్నా దాని బాహ్య వాతావరణం (కరోనా) మిలియన్ల డిగ్రీల మేర అత్యంత వేడిగా ఎందుకు ఉంటుందనే మిస్టరీపై ఈ పరిశోధన కొత్త విషయాలను తెరపైకి తెచ్చింది. భారత్ మొట్టమొదటిసారిగా సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ప్రయోగించిన ఆదిత్య-ఎల్1 నుంచి అందిన డేటాను విశ్లేషించిన శాస్త్రవేత్తలు ఈ వివరాలను వెల్లడించారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ (ఐఐఏ)కు చెందిన ప్రొఫెసర్ ఆర్. రమేశ్ నేతృత్వంలోని బృందం చేసిన ఈ అధ్యయన వివరాలు ప్రఖ్యాత 'ఆస్ట్రోఫిజికల్ జర్నల్ లెటర్స్'లో ప్రచురితమయ్యాయి. శాస్త్రవేత్తలను ఎన్నో ఏళ్లుగా వేధిస్తున్న ప్రశ్న.. సూర్యుడి ఉష్ణోగ్రత తీరు. సూర్యుడి కేంద్రంలో దాదాపు 1.5 కోట్ల డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉంటుంది. కానీ, మన కంటికి కనిపించే ఉపరితలం (ఫొటోస్ఫియర్) వద్ద కేవలం 5,500 డిగ్రీలు మాత్రమే ఉంటుంది. ఆశ్చర్యకరంగా, ఉపరితలానికి ఎంతో దూరంలో ఉండే బాహ్య వాతావరణమైన కరోనాలో ఉష్ణోగ్రత సుమారు 20 లక్షల డిగ్రీల సెల్సియస్ ఉంటుంది. కొన్నిసార్లు ఇది ఏకంగా 4 కోట్ల డిగ్రీలకు కూడా చేరుకుంటుంది. వేడి పుట్టే కేంద్రం నుంచి దూరంగా వెళ్లేకొద్దీ ఉష్ణోగ్రత తగ్గాల్సింది పోయి, ఇలా విపరీతంగా పెరగడం భౌతిక శాస్త్ర నిబంధనలకు విరుద్ధంగా అనిపించడంతో ఇది సౌర శాస్త్రంలో ఓ పెద్ద మిస్టరీగా మిగిలిపోయింది. సూర్యుడి నుంచి వెలువడే సౌర జ్వాలలు (సోలార్ ఫ్లేర్స్), కరోనల్ మాస్ ఎజెక్షన్స్ (సీఎంఈ) వంటి తీవ్రమైన సౌర తుపానులకు కరోనానే పుట్టినిల్లు. ఈ ప్రక్రియలో సూర్యుడు భారీ పరిమాణంలో శక్తిని, ఆవేశపూరిత కణాలను అంతరిక్షంలోకి విడుదల చేస్తాడు. దీనివల్ల భూమిపై అరోరాల వంటి అందమైన దృశ్యాలు ఏర్పడినప్పటికీ.. పవర్ గ్రిడ్లు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు, నావిగేషన్ వ్యవస్థలు, శాటిలైట్లపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ప్రొఫెసర్ రమేశ్ ప్రకారం, సూర్యుడు సాధారణంగా తక్కువ చురుకుగా ఉన్నప్పుడు రోజుకు రెండు నుంచి మూడు సీఎంఈలను విడుదల చేస్తాడు. అదే 11 ఏళ్ల సౌర చక్రంలో గరిష్ఠ స్థాయిలో ఉన్నప్పుడు రోజుకు పదికి పైగా తుపానులను సృష్టిస్తాడు. ఈ క్రమంలో నిరంతరం శక్తిని కోల్పోతున్నప్పటికీ, కరోనా తన అత్యధిక ఉష్ణోగ్రతను ఎలా నిలబెట్టుకోగలుగుతుందనేది శాస్త్రవేత్తలకు అంతుబట్టలేదు. ఒకవేళ ఆ కోల్పోయిన శక్తి తిరిగి భర్తీ కాకపోతే, సూర్యుడు క్రమంగా చల్లబడిపోయి, సౌర వ్యవస్థ మొత్తం ప్రభావితమయ్యేది. ఆదిత్య-ఎల్1 అందించిన డేటా, ఈ శక్తిని కరోనా ఎలా తిరిగి పొందుతుందో వివరిస్తోంది. సౌర తుపానుల ద్వారా శక్తిని కోల్పోయినప్పటికీ, కొన్ని ప్రత్యేక ప్రక్రియల ద్వారా కరోనా తన ఉష్ణోగ్రతను పునరుద్ధరించుకుంటుందని భారత శాస్త్రవేత్తలు తమ అధ్యయనంలో తేల్చారు. ఈ ఆవిష్కరణ సౌర భౌతిక శాస్త్రంలో ఒక మైలురాయిగా నిలవడమే కాకుండా, భూమిపై సాంకేతిక వ్యవస్థలను ప్రభావితం చేసే సౌర తుపానులను మరింత కచ్చితంగా అంచనా వేయడానికి దోహదపడుతుంది.





# ఎల్పీజీ వినియోగదారులు ఈ-కేవైసీ పూర్తి చేయాలి

## ఈ-కేవైసీ గడువు ఆగస్టు 23 వరకు పొడిగింపు



చిత్తూరు, మహి న్యూస్, ఆగస్టు 17: జిల్లా పౌరసరఫరాల శాఖ సమన్వయకర్త కార్యాలయ పరిధిలోని గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల ద్వారా ఎల్పీజీ వినియోగదారులు ఈ-కేవైసీ పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

### ప్రకటనలోని సారాంశం క్రింది విధంగా ఉన్నది క్రింది విధంగా

ఈ-కేవైసీ ప్రక్రియను వేగవంతం చేసేందుకు జిల్లా స్థాయిలో గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లతో సమన్వయం చేసుకుని విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల కార్యాలయాలు, హోమ్ డెలివరీ సిబ్బంది, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల మొబైల్ యాప్‌ల ద్వారా కూడా వినియోగదారులు ఈ-కేవైసీ పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అయితే సర్వర్‌లో సాంకేతిక సమస్యలు, నెట్‌వర్క్ అంతరాయాలు, బయోమెట్రిక్ ధృవీకరణలో జాప్యం కారణంగా కొంతమంది వినియోగదారులు ఈ-కేవైసీ పూర్తి చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ల ద్వారా తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ-కేవైసీ పూర్తి చేసుకోలేకపోయిన వినియోగదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ-కేవైసీ గడువును 23.08.2026 వరకు పొడిగించినట్లు తెలిపారు. జిల్లాలోని సంబంధిత గ్యాస్ ఏజెన్సీలకు మిగిలి ఉన్న ఎల్పీజీ వినియోగదారులందరికీ ఈ విషయాన్ని తెలియజేసి, పొడిగించిన గడువులోపు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేయించేలా తగిన సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. అర్హత కలిగిన ఎల్పీజీ వినియోగదారులందరూ ప్రభుత్వం కల్పించిన ఈ అదనపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 23.08.2026లోపు ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి

# సంతృప్తి స్థాయిని పెంచాలి

చిత్తూరు, మహి న్యూస్, ఆగస్టు 17: ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులు, వినతులను సత్వరమే పరిష్కరించి, ప్రభుత్వ సేవలపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జిల్లాలోని కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రా+=గా) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ ఓ. మోహన్ కుమార్, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు నాయుడు, కెఆర్ఆర్సి డిప్యూటీ కలెక్టర్ ు. వెంకట్ సునీల్, డిప్యూటీ కలెక్టర్. సురేష్ , ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ యు. పుల్లారెడ్డి, డిజాస్టర్ మేనేజ్మెంట్ డిపిఎం్రా. మధుసూదన్ రావు, జిల్లాలోని వివిధ శాఖల ఉన్నత శాఖల తదితరులు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు నమోదు చేస్తున్న ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిగణించి, నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని సూచించారు. కేవలం ఫిర్యాదులను ముగించడం కాకుండా, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలు ప్రభుత్వ సేవల నాణ్యతను అంచనా వేయడంలో కీలకంగా ఉపయోగపడతాయని తెలిపారు.ఎక్కువకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యతతో పరిష్కరించాలని స్పష్టం చేశారు. వివిధ కోర్టులకు సంబంధించిన రెవెన్యూ కేసులపై ప్రత్యేక కౌంటర్లు దాఖలు చేయాలి అధికారుల ఆదేశించారు ప్రతి ఫిర్యాదుకు పూర్తి వివరాలతో సమాధానం నమోదు చేయడంతో పాటు, ఫిర్యాదుదారునికి పరిష్కారంపై స్పష్టమైన సమాచారం అందించాలన్నారు. ప్రభుత్వ సేవలు అందించే ప్రతి శాఖ ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలందించాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించే అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సంతృప్తి ప్రభుత్వ పనితీరుకు ప్రధాన ప్రమాణమని పేర్కొన్న కలెక్టర్, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించి ఫిర్యాదుల పరిష్కారంలో మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పీజీఆర్ఎస్ నోడల్ అధికారులు, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లాలో జరగబోవు గ్రామీణ మరియు పట్టణ స్థానిక సంస్థల రెండవ సాధారణ ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

తిరుపతి, మహి న్యూస్, ఆగస్టు 17: తిరుపతి జిల్లాలో జరగబోవు గ్రామీణ మరియు పట్టణ స్థానిక సంస్థలకు రెండవ సాధారణ ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, సజావుగా నిర్వహించడానికి అవసరమైన చర్యలను చేపట్టాలని ఎంపిడిఓ లు, మున్సిపల్ కమీషనర్లని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు. సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత పై జేసి ఆర్.గోవింద రావు, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ, డి ఆర్ ఓ జి.నరసింహులు, డి పి ఓ సుశీలా దేవి, డి ఎల్ డి ఓ లు, ఎం పి డి ఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, తిరుపతి, నెల్లూరు, కడప జెడ్ పీ సి ఈ ఓ లు, తదితరులతో జిల్లా కలెక్టర్ బంగ్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాకు సంబంధించి 807 గ్రామపంచాయతీలు, 7,342 వార్డుల పరిధిలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఈ ఎన్నికలు రెండు విడుదలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎంపీడీవోలు ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ స్టేషన్ల వివరాలను ఆగస్టు 21వ తేదీ లోపు ఆన్లైన్ నందు పొందుపరచాలని తెలిపారు. వార్డుల పరిధిలో 650 కంటే మించి ఓటర్లు ఉన్న ప్రదేశాలలో అదనపు పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని సూచించారు. పోలింగ్ కేంద్రాలను తప్పనిసరిగా తాత్కాలిక భవనాలలో ఏర్పాటు చేయరాదని ఖచ్చితంగా శాశ్వత ప్రభుత్వ భవనాలలోని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఆగస్టు 21 తేదీ లోపు పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను సిద్ధం చేయాలని, ఆగస్టు 26 తేదీ లోపు అభ్యంతరాలు స్వీకరించాలని తెలిపారు. అభ్యంతరాలను పరిశీలించిన అనంతరం ఆగస్టు 28వ తేదీన తుది పోలీస్ స్టేషన్లో జాబితాను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ద్వారా ఆమోదించిన అనంతరం ఆగస్టు 31వ తేదీన తుది పోలీస్ స్టేషన్లో జాబితాను ప్రచురించాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో హెల్ప్ డెస్క్, సూచిక బోర్డులు, మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి, షామియానా, నిరంతర విద్యుత్తు తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా ఓటర్లు జాబితాలో ఎస్సీ ఎస్టీ బీసీ ఓటర్లను మార్కింగ్ చేయవలసి ఉంటుందని సూచించారు. ఈ ప్రక్రియను ఆగస్టు 18 ప్రారంభించి 22 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్ల మార్కింగ్ సంబంధించి అభ్యంతరాలను ఆగస్టు 26 నుండి 28వ తేదీ లోపు స్వీకరించి క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం గ్రామ సభలలో ప్రవేశపెట్టి ప్రజల సమక్షంలో ధ్రువీకరించిన అనంతరం సెప్టెంబర్ 7న తుది ఎస్సీ ఎస్టీ బీసీ మార్కింగ్ ఓటర్ జాబితాను ఎంపీడీవో కార్యాలయంలో ప్రచురించాలని ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఓటర్లు జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాను సిద్ధం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలని సూచించారు.

## ఇంజరం పంచాయతీ లో ఇంటి ఇంటికి తెలుగుదేశం



తాళ్లరేవు, మహి న్యూస్, ఆగస్టు 17: కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం ఇంజరం గ్రామ పంచాయతీ లో తాళ్లరేవు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ పాల్గొన్నారు, ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం గురించి ఇంటి ఇంటికి వెళ్లి వివరించారు, అనంతరం కరపత్రం పంపిణి చేశారు, ఈ కార్యక్రమం లో డిసి భాస్కర రాజు, బూత్ ఇంచార్జి శ్రీనివాసరావు, రేలంగి శ్రీకాంత్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లో రొయ్యల సాగుకు అనుమతులా? రైతుల నిరసన

మలికిపురం, మహి న్యూస్, ఆగస్టు 17: పంట పొలాల మధ్య రొయ్యల సాగుకు ఇచ్చిన అనుమతులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మలికిపురం మండలం లక్కవరం గ్రామానికి చెందిన వ్యవసాయ రైతులు సోమవారం రాజోలు మత్స్యశాఖ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. లక్కవరం నుంచి మోటార్‌సైకిళ్లపై ర్యాలీగా రాజోలు చేరుకున్న రైతులు మత్స్యశాఖ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మత్స్యశాఖ అధికారిని కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. పంట పొలాల మధ్య రొయ్యల సాగు వల్ల వ్యవసాయ పంటలు, కొబ్బరి తోటలు, భూగర్భ జలాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఎకరాకు 60 బస్తాల వరకు పంట దిగుబడి వచ్చేదని, ప్రస్తుతం రొయ్యల సాగు ప్రభావంతో 10 నుంచి 15 బస్తాలకు మాత్రమే పరిమితమవుతోందని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన ఉప్పునీటి బోర్లను వెంటనే తొలగించాలని, అక్రమ బోర్లపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. పంట పొలాలను రొయ్యల సాగు నుంచి కాపాడి, వ్యవసాయాన్ని పరిరక్షించాలని మత్స్యశాఖ అధికారులను కోరారు.

# సీఎంఓ నుంచి వచ్చిన ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పందన



చిత్తూరు, మహి న్యూస్, ఆగస్టు 17: ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) నుంచి అందిన ప్రజా ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పందించి సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులతో నేరుగా ఫోన్లో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిర్యాదులపై విచారణ చేపట్టి, నిబంధనల మేరకు అవసరమైన చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోనే కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

### సీఎంఓ నుంచి వచ్చిన ఫిర్యాదులపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పందించారు

1) శాంతిపురం మండలం కర్లగట్టకు చెందిన చిన్నస్వామి భూ రికార్డుల సమస్యపై ఫిర్యాదు చేశారు. తన భూమికి సంబంధించిన రికార్డులు మొదటి నుంచి తమ పేరుతోనే ఉన్నాయని, తాము సాగు చేస్తూ అనుభవంలో ఉన్నప్పటికీ రీసర్వే ప్రక్రియలో జాయింట్ ఎల్‌బీఎం నమోదు సందర్భంగా తమ పేరు తొలగించారని కలెక్టర్‌కు వివరించారు. ఈ సమస్యపై ఇప్పటికే మండల కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయంలో రెండు, మూడు సార్లు అర్జీలు సమర్పించినట్లు తెలిపారు. తన ప్రాంతానికి సంబంధించిన ఎల్‌బీఎం నంబర్ 39, సర్వే నంబర్లు 4/1, 4/2 అని వివరించారు. వెబ్‌ల్యాండ్ కరెక్షన్ ద్వారా ఇతరుల పేర్లు నమోదై జాయింట్ ఎల్‌బీఎంలోకి వచ్చినట్లు, తమ పేరును తొలగించి తిరిగి వెబ్‌ల్యాండ్ కరెక్షన్‌లో తమ పేరు నమోదు చేస్తామని అధికారులు గతంలో తెలిపినప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని చిన్నస్వామి కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై జననాయకుడు ద్వారా కూడా ఫిర్యాదు చేసినట్లు, దాదాపు ఆరు నెలలుగా సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. ఇటీవల కూడా సంబంధిత కార్యాలయానికి వెళ్లగా, తమ పరిధిలో ఈ అంశంపై చర్యలు తీసుకునే అధికారం లేదని అధికారులు చెప్పినట్లు కలెక్టర్‌కు వివరించారు. ఫిర్యాదుదారుడి సమస్యను విన్న కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ ఎల్‌బీఎం, ఎక్స్ఛేంజ్ కరెక్షన్, వెబ్‌ల్యాండ్ కరెక్షన్‌కు సంబంధించిన ప్రక్రియ ఏ దశలో ఉందో పరిశీలిస్తామని తెలిపారు. ఇప్పటికే ఏదైనా ప్రపోజల్ ప్రక్రియలో ఉందా, లేక కొత్తగా ప్రపోజల్ సమర్పించాల్సి ఉందా అనే అంశాన్ని సంబంధిత అధికారుల ద్వారా పరిశీలించి, తదుపరి చర్యలపై ఫిర్యాదుదారుడికి సమాచారం అందిస్తామని స్పష్టం చేశారు. సమస్యను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా సర్వేయర్‌ను కూడా ఆదేశించారు. 2)మరో ఫిర్యదూరాలు ఐరాల మండలానికి సంబంధించిన, కామినేని పల్లి, వైఎస్ గెట్, శ్రీమతి సుశీలమ్మతన భూమికి సంబంధించిన వన్‌బీ రికార్డు అందడం లేదని, రికార్డుల్లో ఇతరుల పేర్లు నమోదు కావడంతో భూ విస్తీర్ణానికి సంబంధించిన వివరాల్లో కూడా తేడాలు ఉన్నాయని కలెక్టర్‌కు ఫోన్లో వివరించారు. ఈ సమస్యకు సంబంధించిన వివరాలు, నివేదికలను సమర్పించినట్లు ఫిర్యాదుదారు తెలిపారు. దీనిపై కూడా పూర్తి వివరాలను పరిశీలించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలతో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు తన కార్యాలయానికి రావాలని ఫిర్యాదుదారులకుకలెక్టర్ ఆదేశించారు. 3.కుప్పం మండలం లోని మల్లనూరు పంచాయతీలో ఇందిరమ్మ నగర్ లో త్రాగునీటి పైపులైన్లు మరమ్మత్తులకు గురయ్యాయికలెక్టర్‌కు ఫోన్లో ఫిర్యోధిదారుడు రఘు మణ వివరించారు. ఈ సమస్యకు సంబంధించిన వివరాలు, నివేదికలను సమర్పించినట్లు ఫిర్యాదుదారు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ మీ సమస్యను కడాపిడి క్షేత్రస్థాయిలో సందర్శించి 5 రోజులు లోపు సమస్యను పరిష్కరించడం జరుగుతుందని వివరించారు. సీఎంఓ నుంచి వచ్చిన ఫిర్యాదులను కేవలం అర్జీలుగా పరిగణించకుండా, ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై తక్షణమే విచారణ చేపట్టి, అవసరమైన చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించడంతో పాటు సంబంధిత నివేదికలను సమర్పించాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించబోమని, ప్రతి ఫిర్యాదుపై స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# డీఎస్సీపై మాట్లాడే నైతిక హక్కు వైకాపాకు లేదు: మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి/సచివాలయం, మహి న్యూస్, ఆగస్ట్ 17: ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ పేరుతో ఆశలు చూపి, చివరకు వారిని నట్టేట ముంచిన వైకాపాకు, నాటి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు ఇప్పుడు డీఎస్సీ నియామకాలపై మాట్లాడే కనీస నైతిక హక్కు లేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శాసనమండలిలో డీఎస్సీపై చర్చ సందర్భంగా బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలకు మంత్రి అచ్చెన్నాయుడు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. విద్యాశాఖ మంత్రిగా ఉండి నిరుద్యోగ యువతకు ఒక్క మెగా డీఎస్సీ కూడా ఇవ్వలేకపోయిన బొత్స సత్యనారాయణ ఈరోజు డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూ నీతులు మాట్లాడటం సిగ్గుచేటు. ఐదేళ్లు యువత జీవితాలతో ఆడుకున్న మీరా ఇప్పుడు నిరుద్యోగుల గురించి మాట్లాడేది? అని నిలదీశారు. 2019 నుంచి 2024 వరకు వైకాపా అధికారంలో ఉండి మెగా డీఎస్సీ ఇస్తామని నిరుద్యోగ యువతకు ఆశలు కల్పించిందని, ఆ ప్రకటనలను నమ్మి వేలాది మంది యువత అప్పులు చేసి మరీ శిక్షణ తీసుకుని, ఏళ్ల తరబడి రాత్రింబవళ్లు చదివారని మంత్రి పేర్కొన్నారు. చివరకు నోటిఫికేషన్ ఇవ్వకుండా వారి ఆశలను అడియాసలు చేసి, భవిష్యత్తుతో చెలగాటమాడారని మండిపడ్డారు. నాటి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన బొత్స సత్యనారాయణ ఈ వైఫల్యానికి సమాధానం చెప్పాలి. అధికారంలో ఉన్నప్పుడు చేయాల్సింది చేయకుండా, ఇప్పుడు పెద్దల సభలో నిలబడి డీఎస్సీపై ప్రశ్నలు సంధించడం రాజకీయ ద్వంద్వ వైఖరి కాదా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి, నిరుద్యోగ యువతకు సకాలంలో ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు చేపడితే దానిని కూడా అడ్డుకునేందుకు వైకాపా ప్రయత్నించిందని అచ్చెన్నాయుడు ఆరోపించారు. డీఎస్సీ ప్రక్రియను అడ్డుకునేందుకు ఏకంగా 300 కోర్టు కేసులు వేసిన దుర్మార్గపు వైఖరి వైకాపాదేనని మండిపడ్డారు. కోర్టుల చేత చీవాట్లు తిన్నా వైకాపా నేతలకు బుద్ధి రాలేదని, అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసి, తాము ఉద్యోగాలు ఇచ్చేందుకు ముందుకొస్తే కోర్టు కేసులతో అడ్డుకునేందుకు ప్రయత్నించడం నిరుద్యోగ యువత పట్ల వైకాపాకు ఉన్న చిత్తశుద్ధిని బయటపెడుతోందన్నారు. బొత్స సత్యనారాయణ .. డీఎస్సీపై చర్చకు మేము వెనక్కి తగ్గేది లేదు. శాసనమండలిలో ఏ సమయానికైనా, ఎన్ని రోజులైనా చర్చించేందుకు సిద్ధం. మీరు, మీ పార్టీ సభ్యులు లేవనెత్తే ప్రతి అంశానికి ఆధారాలతో సహా సమాధానం చెబుతాం. అంతేకాదు, మీ ఐదేళ్ల పాలనలో డీఎస్సీ విషయంలో ఏం చేశారు? నిరుద్యోగులకు ఇచ్చిన హామీలేమిటి? వాటిని ఎలా విస్మరించారు? అనే సమగ్ర వివరాలతో కూడిన బుక్‌లెట్‌ను కూడా పంపిస్తాం. ముందు దాన్ని చదువుకుని సభకు రండి. ఆ తర్వాత ఎవరు నిరుద్యోగులను మోసం చేశారో, ఎవరు వారికి ఉద్యోగాలు కల్పించారో మండలి వేదికగానే తేల్చుకుందాం అని మంత్రి అచ్చెన్నాయుడు సవాల్ విసిరారు. ఐదేళ్ల పాటు రాత్రింబవళ్లు కష్టపడి చదివి, ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని, తమ ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల శ్రమను కించపరిచేలా వైకాపా నాయకులు మాట్లాడటం బాధాకరమని మంత్రి పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్యోగాలు సాధించిన యువతను, వారి భవిష్యత్తును వివాదాల్లోకి లాగొద్దని హెచ్చరించారు. మీ ఐదేళ్ల వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి అసత్య ప్రచారాలతో యువతను మరోసారి మోసం చేయాలని చూడొద్దు. నిరుద్యోగుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం మానుకోండి. డీఎస్సీ విషయంలో ఎవరి చిత్తశుద్ధి ఏమిటో, ఎవరి పాలనలో యువతకు ద్రోహం జరిగిందో ఆధారాలతో సహా సభలోనే తేల్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దమ్ముంటే చర్చకు రండి అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# ప్రజల సంతృప్తే అధికారుల పనితీరుకు ప్రధాన కొలమానమం




కాకినాడ, మహి న్యూస్, ఆగస్టు 17: ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజల సంతృప్తే అధికారుల పనితీరుకు ప్రధాన కొలమానమని జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు... సోమవారం జిల్లా కలెక్ట రేటు నందు జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలను జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్,జిల్లా అధికారులతో కలసిజిల్లా కలెక్టర్ నిర్వహించారు. అర్జీలు స్వీకరణకు ముందు గా గతం లో పి జి ఆర్ ఎస్ లోఅందినఅర్జీల పై జిల్లాఅధికారులు తీసుకున్న చర్యలపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ.... పిజిఆర్ఎస్ మరియు రెవెన్యూ క్లినిక్ ద్వారా అందిన అర్జీలు పరి ష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు. ప్రజలకు వచ్చే ఐవీఆర్ఎస్ కాల్స్ ప్రాముఖ్యత పై అవగాహన కల్పిం చాల్సిన అవసరం ఉం దన్నారు.ప్రజలు ఈ కాల్ కు సరైన స్పందన ఇవ్వడం ద్వారా ప్రభుత్వ సేవల నాణ్యత మెరుగు పడుతుందని,ప్రజలు నుండి అందిన ప్రతి వినతి ని సంబంధిత శాఖలు అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి,ధరఖాస్తు దారులతో మాట్లాడి నిర్ణీత గడువులోగా సత్వర పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు రీఓపెన్ కాకుండా నాణ్యమైన పరిష్కారాన్నిచూపాలన్నారు.అర్జీదారులు కార్యాలయాలు చుట్టూ తిరగకుండా,వారికి పూర్తి సంతృప్తి కలిగే విధంగా నాణ్యమైన పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. ఏదైనా కారణంగా ఫిర్యాదు పరిష్కారం సాధ్యం కాకపోతే,దానికి గలకారణాలనులబ్దిదారులకు అర్థమయ్యే విధంగా ఎండార్స్మెంటు ఇవ్వాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం లో ఎటువంటి నిర్లక్ష్యం చూపకూడదని, ఎండార్స్మెంట్లు తప్పుగా నమోదు చేయడం వంటి అంశాలు పట్ల సంబంధిత సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.మానవీయ కోణంలో ప్రతి సమస్య కు నిబంధనలకు లోబడి పరిష్కారాలు అందించా లన్నారు. ఫిర్యా దులపరిష్కారంలో అలసత్వం వహించ కుండా నిర్దేశిత గడువు లోపల సమస్యను పరిష్కరించా లన్నారు... పి జి ఆర్ ఎస్ లో వచ్చే ప్రతి ఫిర్యా దును క్షుణ్ణం గా పరిశీలించి తగు పరిష్కారాన్ని నిర్ణీత గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి సమస్యకు నాణ్యతతో సంతృప్తికరమైన పరి ష్కారమార్గాలుఅందించాలని స్పష్టం చేశారు. రాష్ట్రస్థాయి నుంచి వచ్చే ఫిర్యాదులు పరిష్కారం లో జాప్యాల కు తావు లేకుండా క్షేత్రస్థాయి లో సమగ్రంగా విచారించి పరిష్కరిస్తూ వెంటనే రిపోర్టులు సమర్పించాలని ఆదేశించారు . పిఠాపురం పట్టణ పరిధి లోని జగ్గయ్య చెరువు నీరు కలుషి తం కాకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ కు సూచిం చారు.... కోర్టు కేసులకు సంబంధించి ఒకాలత్ ను వెంటనే ఫైల్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించా రు.. డ్వామా, డిపిఓ, పంచాయతీరాజ్ శాఖలలో కొత్తగా కేసులు వచ్చాయని వాటికి కూడా ఒకాలత్తులు సమర్పించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో పాటు జేసి,డి డి ఓ.వాసుదేవరావు,బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస రావు,స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు నోడల్ అధికారి జె వేణు గోపాల్, అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు తది తరులు పాల్గొన్నారు

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED 9147/1, SRI LAKSHMI NARASIMHA YOGIMAILAVARAM ARCH ROAD, YOGIMAILAVARAM,TIRUPATHI,AP - 517503.A.P .VSAR PUBLICATIONSDOOR NO. 403, PANTA STREET, TIRUPATHI - 517501.RNI NO : APTEL/26/A5325. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

# గిరినాథ్ సెంటర్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణాన్ని పరిరక్షించాలి

## కళాశాల ప్రాంగణంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని కలెక్టర్‌కు యూఎస్ఎఫ్ఐ వినతి



నంద్యాల మహి న్యూస్, ఆగస్టు 17: నంద్యాల పట్టణంలోని 15వ వార్డు గిరినాథ్ సెంటర్‌లో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణం పూర్తిగా నిర్వీర్యంగా మారిందని, అక్కడ మద్యం సేవించడం, ధూమపానం, గంజాయి వినియోగం తదితర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోరెడ్డి నరసింహారెడ్డి తెలిపారు. ఈ సమస్యపై నంద్యాల జిల్లా కలెక్టర్‌కు యూఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. కళాశాల ప్రాంగణాన్ని పరిరక్షించేందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. కళాశాల ప్రాంగణాన్ని పూర్తిస్థాయిలో శుభ్రం చేయడంతో పాటు, చుట్టూ నూతన ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి, మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని కోరారు. కళాశాల ఆవరణం చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ప్రధాన గేటు వద్ద రాత్రి వేళల్లో భద్రత కోసం సెక్యూరిటీ గార్డును నియమించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు, స్థానిక ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికారులు ఈ సమస్యపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని యూఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సాయిరాం రెడ్డి, జిల్లా కార్యదర్శి జై సింహా రెడ్డి, సురేంద్ర నాయక్, దేవానంద్ తదితరులు పాల్గొన్నారు.





# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారాలు అందించాలి

## జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



కర్నూలు, ఆగస్టు 17: మహి న్యూస్: ప్రజల నుంచి అందుతున్న వినతులను సకాలంలో, నాణ్యతతో పరిష్కరించి అర్జీదారులు సంతృప్తి చెందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందుతున్న ప్రతి దరఖాస్తును నిర్దేశిత గడువులోగా, నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వానికి తావులేకుండా ప్రతి అర్జీపై బాధ్యతతో స్పందించాలని అధికారులను ఆదేశించారు. వెంటనే పరిష్కరించడం సాధ్యం కాని సమస్యల విషయంలో అందుకు గల కారణాలను అర్జీదారులకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. పీజీఆర్ఎస్‌లో నమోదవుతున్న 'రీ-ఓపెన్' (పునఃప్రారంభం), 'ఇంప్రాపర్ రెడ్రెసల్' (సక్రమంగా పరిష్కరించని కేసులు) పూర్తిగా తగ్గేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డి.ఆర్.ఓ సి. వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అనురాధ, శివ ప్రసాద్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కర్నూలులో 74 ఉద్యోగ ఖాళీలతో జాబ్ డ్రైవ్




కర్నూలు, ఆగస్టు 17: మహి న్యూస్: జిల్లా నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ శనివారం కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నారు. జాబ్ డ్రైవ్‌కు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక యువతకు ప్రాధాన్యత కల్పించేలా ప్రతి నాలుగో శనివారం ఉద్యోగ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ జాబ్ డ్రైవ్‌లో ఫ్రెష్ బౌల్ హార్టికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ రాయలసీమ ఆల్కలీస్ అండ్ అలైడ్ కెమికల్స్ లిమిటెడ్, జై రాజ్ ఇస్పాత్ లిమిటెడ్ సంస్థలు పాల్గొంటున్నాయి. మొత్తం 74 ఉద్యోగ ఖాళీలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఐటీఐ, డిప్లొమా, బీటెక్, డిగ్రీ, ఎంఎస్సీ, ఎంబీఏ తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు పోస్టర్‌లో పేర్కొన్న అర్హతల ప్రకారం జాబ్ డ్రైవ్‌కు హాజరు కావచ్చు. అభ్యర్థులు రెజ్యూమ్, విద్యార్హతలు, అనుభవ ధ్రువపత్రాలతో హాజరు కావాలని జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అండ్ స్కిల్ ఆఫీసర్ పి. దీప్తి కోరారు. మరిన్ని వివరాల కోసం 6300009183, 8374231357 నంబర్లను సంప్రదించాలని సూచించారు. పి. దీప్తి జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అండ్ స్కిల్ ఆఫీసర్ కర్నూలు జిల్లా

# గడువులోపు పీజీఆర్ఎస్ సమస్యలను పరిష్కరించాలి

## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

## విభాగాధిపతి అర్జీదారుడితో స్వయంగా మాట్లాడాలి

## ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 17 అర్జీలు




కర్నూలు, ఆగస్టు 17: మహి న్యూస్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చే అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. ప్రతి అర్జీదారుడితో సంబంధిత విభాగాధిపతి స్వయంగా మాట్లాడి సమస్యను తెలుసుకుని, నాణ్యతతో పరిష్కరించాలని సూచించారు. సోమవారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమానికి మొత్తం 17 అర్జీలు వచ్చాయి. అర్జీదారుల నుంచి సమస్యలను కమిషనర్ స్వయంగా విని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్జీదారులతో సంబంధిత విభాగాధిపతులు స్వయంగా మాట్లాడాలని, సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకుని నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జీవీ కృష్ణ, మేనేజర్ జునైద్, కార్యదర్శి నాగరాజు, ఎంఈలు మనోహర్ రెడ్డి, ఏసీపీ నాగరాజు, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, ఆర్వోలు వాజిద్, క్రిస్టోఫర్ తదితరులు పాల్గొన్నారు.

# వీబీ జీ రామ్ జీ పథకం కింద శ్రామికులకు పనులు కల్పించడంలో పురోగతి తీసుకురావాలి

## పనులు కల్పించడంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

## జలధార-జలహారతి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



కర్నూలు, ఆగస్టు 17: మహి న్యూస్: వీబీ జీ రామ్ జీ పథకం కింద శ్రామికులకు పనులు కల్పించడంలో మరింత పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి డ్వామా పీడీని ఆదేశించారు. పనులు కల్పించడంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పీజీఆర్ఎస్, రీ-సర్వే, జలధార--జలహారతి తదితర అంశాలపై



జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వీబీ జీ రామ్ జీ పథకం కింద శ్రామికులకు పనులు కల్పించడంలో తుగ్గలి మండలంలో మంచి పురోగతి సాధించారని తెలిపారు. అయితే కౌతాళం, మంత్రాలయం, కోసిగి తదితర మండలాల్లో పనులు కల్పించడంలో పురోగతి చాలా తక్కువగా ఉందన్నారు. ఆయా మండలాల్లో పనుల కల్పనను వేగవంతం చేయాలని సంబంధిత ఏపీఓలను ఆదేశించారు. పురోగతి తక్కువగా ఉన్న మండలాల్లో సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరుపై దృష్టి సారించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీని ఆదేశించారు.

### జలధార-జలహారతి పనులు వేగవంతం

జలధార-జలహారతి కార్యక్రమం కింద చేపడుతున్న పనుల పురోగతిపై ప్రతిరోజూ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పర్యటించి గుర్తించిన పనుల వివరాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఇప్పటికే గుర్తించిన పనుల నమోదు, మంజూరు ప్రక్రియను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మిగిలిన అర్హత కలిగిన పనులను కూడా త్వరితగతిన గుర్తించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. మంజూరు పొందిన పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, పనులు ప్రారంభించిన వివరాలను ప్రతిరోజూ నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.

### పీజీఆర్ఎస్ అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

పీజీఆర్ఎస్‌కు సంబంధించి అధికారుల లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇకపై ఏ అర్జీ కూడా నిర్దేశిత గడువు దాటకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

### రీ-సర్వే దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి

జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ మాట్లాడుతూ రీ-సర్వేకు సంబంధించి వీఆర్వోల లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. తహసీల్దార్లు తమ పరిధిలోని గ్రామాల వారీగా పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి, ఆలస్యానికి గల కారణాలను గుర్తించి తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా తహసీల్దార్ల లాగిన్‌లలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డి.ఆర్.ఓ సి. వెంకట నారాయణమ్మ, డ్వామా పీడీ నరసింహా రెడ్డి, డీఎంహెచ్ఓ డా. కామేశ్వర ప్రసాద్, పంచాయతీరాజ్ ఎస్ఈ ప్రభాకర్ రెడ్డి, డీటీసీ శాంతకుమారి, డీసీహెచ్ఎస్ డా. జాఫ్రుల్లా, డీఆర్‌డీఏ పీడీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 109 ఫిర్యాదులు

## ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు

## కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

కర్నూలు, ఆగస్టు 17: మహి న్యూస్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి, సమస్యలను పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు.





కర్నూలు కొత్తపేటలోని కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను ఎస్పీ స్వీకరించి, ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి మొత్తం 109 ఫిర్యాదులు అందాయి.

### వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ముఖ్యమైనవి:

రైల్వే ఉద్యోగాల పేరుతో రూ.11.10 లక్షల మోసం:

కరీంనగర్‌కు చెందిన సూర్య రైల్వే ఉద్యోగాలు ఇప్పిస్తామని ముగ్గురు వ్యక్తుల నుంచి రూ.11 లక్షల 10 వేలు తీసుకుని మోసం చేశాడని కల్లూరు మండలం ముజఫర్‌నగర్‌కు చెందిన చిరంజీవిరాజు ఫిర్యాదు చేశారు.

### మూడున్నర ఎకరాల భూమి ఆక్రమణపై ఫిర్యాదు:

మంత్రాలయం మండలం చిలకలడోణ గ్రామానికి చెందిన తాయన్న తనకు చెందిన మూడున్నర ఎకరాల పొలాన్ని కొప్పు వెంకటేష్, కొప్పు రాగన్నలు ఆక్రమించుకున్నారని ఫిర్యాదు చేశారు.

### విద్యుత్ లైన్‌కు నష్టపరిహారం చెల్లించలేదని ఫిర్యాదు:

తుగ్గలి మండలం రోల్లపాడు తండాకు చెందిన నాగేంద్ర నాయక్, సురేష్ నాయక్, డాకే నాయక్, రాజు నాయక్‌లు ఏపీ ఇన్‌ఫ్రా కంపెనీకి చెందిన ఇద్దరు వ్యక్తులు తమ పొలాల్లో 400 కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు చేసి రూ.35 లక్షల నష్టపరిహారం ఇస్తామని చెప్పి రూ.10 లక్షలు మాత్రమే చెల్లించారని, మిగిలిన రూ.25 లక్షలు ఇవ్వలేదని ఫిర్యాదు చేశారు.

### ఎరువులు, సబ్సిడీ విత్తనాల పేరుతో రూ.20.46 లక్షల మోసం:

హోళగుంద మండలం నెరణికి గ్రామానికి చెందిన నాగరాజు, ఇతర రైతులు ఎరువులు, సబ్సిడీ విత్తనాలు ఇప్పిస్తామని చెప్పి 16 మంది రైతుల నుంచి రూ.20 లక్షల 46 వేలు తీసుకుని మోసం చేశారని ఫిర్యాదు చేశారు.

### బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు:

కర్నూలు షరాఫ్ బజార్‌కు చెందిన వేణుగోపాల్ కర్నూలు వార్త ఆఫీస్ సమీపంలోని స్థలం విషయంలో కొందరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నారని, తాను ఇచ్చిన డబ్బులు, బంగారం తిరిగి ఇప్పించేలా న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు.

### కోర్టు ఆర్డర్ ఉన్నా న్యాయం జరగడం లేదని ఫిర్యాదు:

కోడుమూరు మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన అంజన్ రెడ్డి తన స్థలానికి సంబంధించి కోర్టు ఆర్డర్ కాపీ ఉన్నప్పటికీ న్యాయం జరగడం లేదని, సమస్యను పరిష్కరించాలని ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ రాఘవేంద్ర, సీఐలు మస్తాన్ వలి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.
జిల్లా పోలీసు కార్యాలయం, కర్నూలు

# దాగిన వాస్తవాలకు వెలుగే 'కలం'

## సమాజ మార్పులో పాత్రికేయుల పాత్ర కీలకం

## ప్రజాస్వామ్యానికి పాత్రికేయులు వెన్నెముక

## పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు




కర్నూలు, ఆగస్టు 17: మహి న్యూస్: సమాజంలో ప్రజా సమస్యలు, లోపాలు, దాగిన వాస్తవాలను వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో కీలకమని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పాత్రికేయులు వెన్నెముకలాంటి వారని పేర్కొన్నారు. సోమవారం వెంకటరమణ కాలనీలోని కీర్తన అనాథాశ్రమంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ నిర్వహించిన 70వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి కమిషనర్ చల్లా ఓబులేసు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వ యంత్రాంగానికి మధ్య పాత్రికేయులు వారధిగా పనిచేస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు. నిష్పక్షపాతంగా వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావడం ద్వారా సమాజంలో చైతన్యం, మార్పునకు పాత్రికేయులు దోహదపడుతున్నారని తెలిపారు. పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ పరిధిలో ఉన్న మేరకు తన దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి నగరపాలక సంస్థ తరఫున సాధ్యమైనంత వరకు కృషి చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు. అనంతరం కమిషనర్ కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. చిన్నారులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షులు ఈ.ఎన్. రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోరంట్ల కొండప్ప, సీనియర్ జర్నలిస్ట్ జి. చంద్రశేఖర్, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే. నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి అంజి, జిల్లా ఉపాధ్యక్షుడు దస్తగిరి, సహాయ కార్యదర్శులు శివరాజ్ కుమార్, అవినాష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మధు, సీనియర్ జర్నలిస్ట్ శ్రీకాంత్, మస్తాన్, నగర అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వరరావు, మల్లికార్జున, సీనియర్ నాయకులు భాస్కర్, శ్రీనాథ్ రెడ్డి, సాగర్, రమేష్ రెడ్డి, సుధాకర్, పరమేష్, ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఫీ, జిల్లా అధ్యక్షుడు సుధాకర్, చాంద్ తదితరులు పాల్గొన్నారు.




# తాగునీటి సరఫరా పునరుద్ధరణ

## మంగళవారం అర్ధరాత్రి నుంచి యథావిధిగా సరఫరా

## నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



కర్నూలు, ఆగస్టు 17: మహి న్యూస్: నగరంలోని అశోక్‌నగర్ నీటి శుద్ధి కేంద్రం (పంప్‌హౌస్)లో చేపట్టిన నిర్వహణ మెరుగుదల, మరమ్మతులు, పూడిక, ఇతర అవక్షేపాల తొలగింపు పనులు విజయవంతంగా పూర్తయ్యాయని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. సోమవారం పంప్‌హౌస్‌లో జరుగుతున్న మరమ్మతు పనులను కమిషనర్ పరిశీలించారు. పనులను పూర్తి స్థాయిలో నాణ్యతతో పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పంప్‌హౌస్ నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు శుద్ధి, మరమ్మతు పనులు చేపట్టడం వల్ల సోమవారం నగరంలోని పలు కాలనీల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. పనులు పూర్తికావడంతో మంగళవారం అర్ధరాత్రి నుంచి తాగునీటి సరఫరాను యథావిధిగా పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. నీటి సరఫరాలో ఏర్పడిన అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు సంయమనం పాటించి సహకరించినందుకు కమిషనర్ ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు ఎన్.ఆర్.పేట, బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. అలాగే సెట్కూర్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, డీఈఈ నరేష్, ఏఈలు జనార్ధన్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవి, ఎంజల్ ప్రణీత తదితరులు పాల్గొన్నారు.







EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT # 87/985-V-P-C-29,VIJAYAPURICOLONY, BESIDE KENDRIYA VIDYALAYA SCHOOL, NEAR NADHYAL CHECKPOST, KURNOOL-518001,KURNOOL DIST, A.P PRINTED AT VSAR PRINTERS, KURNOOL-518001.RNI NO : APTEL/26/A3560. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com

# ప్రజలలో సంతృప్తి స్థాయి పెరిగేలా పిజిఆర్ఎస్ అర్జీలు నాణ్యతగా పరిష్కరించాలి



మదనపల్లి, మహి న్యూస్, ఆగస్టు 17 : ప్రజలలో సంతృప్తి స్థాయి పెరిగేలా పిజిఆర్ఎస్ అర్జీలు నాణ్యతగా త్వరితగతిన పరిష్కరించాలని ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు... ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి జిల్లా కలెక్టర్ తోపాటు సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ వెంకటేష్, కెఆర్ఆర్సి ఎస్డిసి చంద్రశేఖర్ రెడ్డి, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్డిసి మాధవరెడ్డి, సర్వే శాఖ ఏడి శాంతరాజ్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు.

### ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..

1. పిటిఎం మండలం రాపూరివారిపల్లె పంచాయతీ నాగన్న కోటకు చెందిన మల్లంపల్లి వెంకటరమణ... తనకు రెండు చెవులు వినిపించవని, వినికిడి లోపంతో బాధపడుతున్న తనకు చెవిటి మిషన్ తో పాటు పింఛను కూడా మంజూరు చేయాలని కోరుతూ ఇంఛార్జి జిల్లా కలెక్టర్ దరఖాస్తు సమర్పించారు. 2. మదనపల్లె ఇందిరానగర్ కు చెందిన షేక్ రాహత్ జాన్... ఇందిరమ్మ గృహ నిర్మాణం మూడో దశలో తన పేరు ఎంపిక అయిందని పట్టా కూడా ఇచ్చారని, పునాదులు వేసామని, కానీ ప్రస్తుతం తన పేరు లబ్ధిదారుల జాబితాలో లేదని గృహ నిర్మాణ శాఖ వారు తెలియజేస్తున్నారని, విచారించి న్యాయం చేయాలని కోరుతూ ఇన్‌చార్జ్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. 3.మదనపల్లె మండలం, పెంచుపాడు గ్రామ పంచాయతీ వందివారిపల్లెకు చెందిన మునిగుంతల రమణ... తన రెండు కాళ్లు చచ్చుబడి నడవలేని స్థితిలో ఉన్నానని.. పెన్షన్ మంజూరు చేయవలసిందిగా కోరుతూ ఇంచార్జ్ కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 347 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు ఇన్‌చార్జ్ కలెక్టర్, సబ్ కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం కార్యాలయ సూపర్ ఆడిట్ పిటిషన్లకు సత్వర పరిష్కారం

### 13 పిటిషన్లపై విచారణ.. అర్జీదారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు



మదనపల్లి, మహి న్యూస్, ఆగస్టు 17: ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, సీఎం కార్యాలయ సూపర్ ఆడిట్ టీం ద్వారా గుర్తించిన పిటిషన్లపై జిల్లా స్థాయిలో విచారణ చేపట్టి పరిష్కారం చూపుతున్నట్లు ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ శివ నారాయణ శర్మ తెలిపారు. సోమవారం మదనపల్లి కలెక్టరేట్‌లోని కోర్టు హాలులో సీఎం కార్యాలయ సూపర్ ఆడిట్ టీం ద్వారా జిల్లాకు పంపిన పిటిషన్లపై ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ శివ నారాయణ శర్మ సంబంధిత అధికారులు, అర్జీదారులతో స్వయంగా విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 13 పిటిషన్లను విచారించి పరిష్కరించారు. సీఎం కార్యాలయ సూపర్ ఆడిట్ టీం ద్వారా పరిశీలన అనంతరం జిల్లాకు పంపిన పిటిషన్లలో అధికారులు, సంబంధిత శాఖల స్థాయిలో ఏవైనా లోపాలు లేదా పొరపాట్లు చోటుచేసుకున్నాయా అనే అంశాలను పరిశీలించారు. ప్రతి పిటిషన్‌కు సంబంధించిన అధికారులను, అర్జీదారులను వ్యక్తిగతంగా పిలిపించి సమస్యను పూర్తిస్థాయిలో తెలుసుకున్నారు. అధికారుల స్థాయిలో ఏవైనా లోపాలు లేదా పొరపాట్లు గుర్తించిన సందర్భంలో వాటిని తక్షణమే సరిదిద్ది, అర్జీదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా నిబంధనల ప్రకారం అధికారులు తీసుకున్న నిర్ణయం సరైనదిగా ఉన్న సందర్భంలో, సంబంధిత చట్టాలు, నిబంధనలను అర్జీదారులకు స్పష్టంగా వివరించి, వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతతో పరిశీలించి, నిబంధనల పరిధిలో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని శివ నారాయణ శర్మ సూచించారు. అర్జీదారులకు ప్రభుత్వ నిర్ణయాలు, నిబంధనలపై స్పష్టమైన సమాచారం అందించడం ద్వారా పారదర్శకతను పెంపొందించాలని తెలిపారు. సీఎం కార్యాలయం నుంచి సూపర్ ఆడిట్ ద్వారా గుర్తించిన పిటిషన్లపై ప్రత్యేక దృష్టి సారించి, లోపాలు ఉన్న చోట వాటిని సరిదిద్దడం, నిబంధనల ప్రకారం ఉన్న అంశాలను అర్జీదారులకు వివరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో విచారణ చేపట్టి పరిష్కార చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కేఆర్సిసి ఎస్డిసి చంద్రశేఖర్ రెడ్డి, పిజిఆర్ఎస్ విభాగం సూపరింటెండెంట్ కలందర్, సంబంధిత అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## మరింత సమర్థవంతంగా “స్మార్ట్ కిచెన్ వ్యవస్థ” విస్తరణ..!



### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, మహి న్యూస్ ఆగస్టు 17 : ప్రతిరోజూ విద్యార్థులకు శుచికర, రుచికరమైన పోషక విలువలున్న మధ్యాహ్న భోజనాన్ని సకాలంలో అందిస్తూ.. దేశానికే స్ఫూర్తినిస్తున్న స్మార్ట్ కిచెన్ వ్యవస్థ ద్వారా త్వరలో లక్ష మందికి విస్తరిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. జిల్లాలో కిచెన్ మేనేజర్లుగా ఎస్.హెచ్.జి. మహిళల ఆధ్వర్యంలో వినూత్నంగా అమలవుతున్న స్మార్ట్ కిచెన్ వ్యవస్థ.. దేశానికే స్ఫూర్తిగా నిలుస్తున్నందుకు జిల్లా యంత్రాంగం గర్వించదగ్గ విషయం అని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. “స్మార్ట్ కిచెన్ వ్యవస్థ” ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు, మరింత విస్తృత పరిచేలా చేపట్టిన అదనపు స్మార్ట్ కిచెన్ ల నిర్మాణ పురోగతిపై.. సంబంధిత కమిటీ సభ్యులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో జేసీ డా. నిధీమీనా, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, డిఆర్వో మల్లికార్జునుడు, అన్ని రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్మార్ట్ కిచెన్ నిర్వహణ బాధ్యతలను కిచెన్ మేనేజర్లతో పాటు.. ఈ బృహత్తర కార్యంలో భాగస్వామ్యం అయిన సంబంధిత శాఖల అధికారులందరూ.. నిబద్ధతతో, బాధ్యతతో వారి బాధ్యతలను నిర్వహించడంతో విద్యార్థులకు పరిశుభ్రమైన, నాణ్యమైన, పోషకాహారం సకాలంలో అందుతోందన్నారు. స్మార్ట్ కిచెన్‌లో తయారవుతున్న భోజనంపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి వస్తున్న సానుకూల స్పందన ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. ప్రతి విద్యార్థికి కూడా భోజన ప్లేట్ యూనిక్ గా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ అంశాలన్నింట్లో కూడా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రస్తుతం 27 స్మార్ట్ కిచెన్ల ద్వారా.. 864 పాఠశాలల్లో దాదాపు 53 వేల మంది విద్యార్థులకు ప్రతిరోజూ శుచికరమైన రుచికర భోజనం ప్రత్యేక ఫుడ్ ట్రాన్స్ పోర్ట్ వాహనాల ద్వారా అందుతోందన్నారు. త్వరలో జిల్లాలో ప్రతిరోజూ సుమారు లక్ష మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించే మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని స్మార్ట్ కిచెన్ల నిర్వహణలో భాగంగా.. శుచిగా, రుచిగా వంట వండడం, సకాలంలో రవాణా, సంతృప్తి స్థాయిలో వడ్డించడం.. మొదలైన అంశాల్లో పనితీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు.



బాధ్యతతో కూడిన శిక్షణ పొందిన డ్రైవర్ల ద్వారా ఫుడ్ ట్రక్కుల ద్వారా భోజనాన్ని సరఫరా చేయడం జరుగుతోందన్నారు. దేశంలోనే ఏ సంస్థ అమలు చేయని స్థాయిలో అత్యాధునిక సాంకేతికత, పటిష్టమైన నిర్వహణ వ్యవస్థ, నాణ్యత ప్రమాణాలతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ప్రతి అధికారి, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేస్తున్న స్మార్ట్ కిచెన్ వ్యవస్థను జాతీయ స్థాయిలో నీతీ ఆయోగ్ నుండి ప్రశంసలతో పాటు.. దేశానికే స్ఫూర్తిగా నిలిచామన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్యలక్ష్మి, సమగ్ర శిక్ష అభియాన్ ఏపీసీ అనురాధ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులు, సివిల్ సప్లై, రవాణా శాఖ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌పై ప్రజల్లో సానుకూల స్పందన పెంపొందించాలి..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప, మహి న్యూస్ ఆగస్టు 17 : ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత, పారదర్శకతతో పాటు ప్రజల్లో నమ్మకాన్ని, సానుకూల స్పందనను పెంపొందించాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ డా. నిధి మీనా తోకలిసి ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంలో పెండెన్సీ పై అధికారులతో జిల్లా కలెక్టర్ సుమీక్షించారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ



పరిస్థితులను తెలుసుకున్న తర్వాతే తగిన పరిష్కారం చూపాలని సూచించారు. అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పిజిఆర్ఎస్ వ్యవస్థపై అధికారులు పారదర్శకంగా వ్యవహరిస్తూ.. ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల పరిష్కార నివేదిక అందివ్వడంలో.. గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీ బాధ్య అధికారులు పొంతనలేని సమాధానాలు అర్జీదారులకు అందివ్వకూడదని, అర్జీదారుడు అందించే ఫిర్యాదుకు.. సరైన, సూటి సమాధానం ఇవ్వాలన్నారు. ప్రజల్లో పీజీఆర్ఎస్ ద్వారా పరిష్కరించిన ఫిర్యాదులపై ప్రజల అభిప్రాయం ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌లను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అలాగే ప్రజలు తమ ఫిర్యాదుల స్థితిగతులను టోల్‌ఫ్రీ నంబర్ 1100కు ఫోన్



చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. తహసీల్దార్లు, శాఖాధిపతులు, పీజీఆర్ఎస్ సిబ్బంది ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఈ విషయంలో తహసీల్దార్లు, శాఖాధిపతులు ఎల్లప్పుడు పైస్థాయి అధికారులు, పిజిఆర్ఎస్ సిబ్బంది, ఫిర్యాదుదారులు సమాచారం అందిపుచ్చుకునేలా అందుబాటులో ఉండాలని, ఎక్కడా కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చేసుకోవాలన్నారు. కార్యాలయ వ్యవస్థను పదిలం చేయడంలో ప్రధాన భూమిక పోషించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీస్ విధానాన్ని ఖచ్చితంగా అమలయ్యేలా సంబంధిత శాఖల జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అన్ని శాఖలు జిల్లా స్థాయి కార్యాలయం నుండి మండల, గ్రామ స్థాయి కార్యాలయాల వరకు.. అఫీషియల్ కరస్పాండెన్స్, ఉత్తర ప్రత్యుత్తరాలు, జీవోలు, మెమోలు, అన్ని రకాల కార్యకలాపాలకు సంబంధించి ప్రతి డాక్యుమెంట్ ను ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ చర్యలు, ఈ ఖరీఫ్ సీజన్‌లో ప్రత్యామ్నాయ సాగు విధానాలపై జిల్లా ప్రజలు, రైతుల్లో అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందుకోసం నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, జెడ్పీ సీఈవో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ కలెక్టర్ రంగస్వామి, డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, సమగ్ర శిక్ష ఏపీసీ అనురాధ, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల భూసేకరణను వేగవంతం చేయాలి...!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
### పెండింగ్ భూసేకరణ, పరిహారం, అవార్డులను త్వరితగతిన పూర్తి చేయాలి




కడప, మహి న్యూస్ ఆగస్టు 17: జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నీటిపారుదల, జాతీయ రహదారులు, రైల్వే, సౌర విద్యుత్, మురుగునీటి శుద్ధి కేంద్రాలు, ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుంచి.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. వైఎస్సార్ జిల్లాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన రెవెన్యూ అంశాలు, భూసేకరణ పురోగతిపై.. సంబంధిత అధికారులతో విసి ద్వారా సమీక్షించారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్. భావన, డీఆర్వో మల్లికార్జునుడు, ఆర్డీవోలు, సంబంధిత ప్రాజెక్టుల డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రాజెక్టుల పురోగతికి భూసేకరణ



కీలకమైనందున పెండింగ్ అవార్డులు, పరిహారం, ప్రతిపాదనలు, భూమి అప్పగింతలను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో జరుగుతున్న అన్ని ప్రాజెక్టులు అత్యంత ప్రాధాన్యత కలిగినవని, భూసేకరణ, పరిహారం, అవార్డులు, రెవెన్యూ సంబంధిత ప్రక్రియలను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సాధారణ రెవెన్యూ విధులతో పాటు ప్రతిరోజూ కొంత సమయం ప్రాజెక్టుల పనులకు కేటాయించి, ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలన్నారు. భూసేకరణను క్రమపద్ధతిలో, నిబద్ధతతో చేపడితే సులభంగా పూర్తి చేయవచ్చన్నారు. నీటిపారుదల ప్రాజెక్టులకు అవసరమైన 1,34,938.63 ఎకరాల్లో 1,19,433.995 ఎకరాలు ఇప్పటికే సేకరించగా, ఇంకా పెండింగ్ లో ఉన్న భూసేకరణపై అధికారులు దృష్టి సారించాలన్నారు. సోమశిల, తెలుగు గంగ, జీఎన్ఎస్ఎస్--హెచ్ఎన్ఎస్ఎస్ లిఫ్ట్, కుందూ - పెన్నా, గండికోట, రాజోలి తదితర ప్రాజెక్టుల భూసేకరణను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి 1,635.42 హెక్టార్ల భూమి సేకరణ నమోదైందని, అందుకు సంబంధించి దాదాపు 90% పరిహారం కూడా చెల్లించినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన పరిహారం, అదనపు భూసేకరణ, అవార్డు ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రాజంపేట--రాయచోటి, ఒంటిమిట్ట ప్రాంతాల్లో రహదారి రూపకల్పనపై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, ప్రజలకు సౌకర్యవంతంగా పనులు చేపట్టాలని సూచించారు. కడప, జమ్మలమడుగు, పులివెందుల డివిజన్లలో రహదారులు, వంతెనలు, పారిశ్రామిక ప్రాంతాలు, రైల్వే మార్గాలు, జల జీవన్ మిషన్ తదితర అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణను కూడా సమీక్షించారు. అలాగే 7 మురుగునీటి శుద్ధి కేంద్రాలకు అవసరమైన 7.18 ఎకరాల భూమి సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టులకు సంబంధించిన 1,233.96 ఎకరాల భూమి భూసేకరణ, లీజు ప్రక్రియను పరిశీలించి, పెండింగ్ ప్రతిపాదనలను త్వరగా పూర్తి



చేయాలని ఆదేశించారు. రైల్వే ఆర్ఓబీలు, ఆర్‌యూబీలు, విద్యుదీకరణ, బైపాస్ లైన్, మూడో--నాలుగో రైల్వే లైన్లకు సంబంధించిన భూసేకరణ పురోగతిని కూడా సమీక్షించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి, పెండింగ్ ప్రతిపాదనలు, పరిహారం, అవార్డులు, భూసేకరణ ప్రక్రియలను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

# దేశ అంతర్గత భద్రతలో సీఆర్పీఎఫ్ సేవలు అమోఘం

### జవాన్ల సంక్షేమానికి మోదీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం

కలికిరి, మహి న్యూస్, ఆగస్టు 17: దేశ అంతర్గత భద్రతను కాపాడటంలో సీఆర్పీఎఫ్ బలగాలు చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సీఆర్పీఎఫ్ జవాన్ల వల్లే దేశం సురక్షితంగా ఉందనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందని పేర్కొన్నారు. దేశ భద్రత, సార్వభౌమత్వ పరిరక్షణ కోసం 24 గంటలూ విధులు నిర్వహిస్తున్న జవాన్ల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తిరుపతి విమానాశ్రయానికి చేరుకున్న కేంద్ర మంత్రికి టీటీడీ సభ్యుడు భానుప్రకాశ్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో కలికిరిలోని సీఆర్పీఎఫ్ కేంద్రానికి చేరుకున్న కేంద్ర మంత్రి తొలుత అమరవీరుల స్థూపాన్ని సందర్శించి నివాళులర్పించారు. సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

### రూ.26 కోట్లతో ఆధునిక భవనాలు

కలికిరి సీఆర్పీఎఫ్ కేంద్రంలో రూ.26 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆఫీసర్స్ మెస్, సబార్డినేట్ ఆఫీసర్స్ మెస్, రిక్రియేషన్ క్లబ్, స్టోర్ బ్లాక్, ట్రేడ్స్‌మెన్ బ్లాక్ భవన సముదాయాలను కేంద్ర మంత్రి ప్రారంభించి జాతికి అంకితం చేశారు. వీటిలో రూ.9.47 కోట్లతో ఆఫీసర్స్ మెస్, రూ.7.90 కోట్లతో సబార్డినేట్ ఆఫీసర్స్ మెస్, రూ.4.90 కోట్లతో రిక్రియేషన్ క్లబ్, రూ.4.55 కోట్లతో స్టోర్ బ్లాక్ నిర్మించారు. ఈ ఆధునిక మౌలిక వసతులు సీఆర్పీఎఫ్ అధికారులు, జవాన్లకు మెరుగైన సౌకర్యాలను అందించడంతో పాటు వారి విధి నిర్వహణ సామర్థ్యాన్ని మరింత పెంచనున్నాయి. ఈ సందర్భంగా సీఆర్పీఎఫ్ జవాన్లు, అధికారులకు అందుతున్న సౌకర్యాలపై కేంద్ర మంత్రి ఆరా తీశారు. కొత్తగా నిర్మించిన భవనాలను పరిశీలించి వాటి వినియోగం, నిర్వహణ



తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

### జవాన్ల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యం

ఈ సందర్భంగా సీఆర్పీఎఫ్ జవాన్లను ఉద్దేశించి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ, కొత్తగా ప్రారంభించిన భవనాలు కేవలం నిర్మాణాలు మాత్రమే కాదని, జవాన్ల సంక్షేమం, సౌకర్యాలు, పనితీరు మెరుగుపర్చాలనే కేంద్ర ప్రభుత్వ నిబద్ధతకు ప్రతీకలని అన్నారు. దేశ అంతర్గత భద్రత, సార్వభౌమత్వ పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ సిబ్బందికి సాధ్యమైనంత మెరుగైన, ప్రపంచస్థాయి సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు.

### రిక్రియేషన్ క్లబ్‌తో ఒత్తిడి దూరం

కఠినమైన విధుల అనంతరం జవాన్లు కొంత సమయం ప్రశాంతంగా గడిపేందుకు రిక్రియేషన్ క్లబ్ ఉపయోగపడుతుందని కేంద్ర మంత్రి తెలిపారు. జవాన్ల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు ఆటలు, క్రీడలు, వినోద కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇది దోహదపడుతుందన్నారు. స్టోర్, ట్రేడ్స్‌మెన్ బ్లాక్‌లు ముఖ్యమైన వస్తువులు, వనరులను సురక్షితంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు ఉపయోగపడతాయని చెప్పారు. ఆధునిక సౌకర్యాలతో కూడిన ఈ భవనాలు బలగాల కార్యాచరణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

### సీఆర్పీఎఫ్ ఆధునీకరణపై ప్రత్యేక దృష్టి

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో సీఆర్పీఎఫ్ సహా కేంద్ర సాయుధ పోలీసు బలగాల ఆధునీకరణకు కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని బండి సంజయ్ తెలిపారు. జవాన్లతో పాటు వారి కుటుంబాల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. జవాన్లు దేశ భద్రత కోసం విధుల్లో ఉన్నప్పుడు దేశ ప్రజలు సురక్షితంగా ఉన్నామనే నమ్మకంతో ఉంటారని, అందుకే వారి ప్రతి అవసరాన్ని చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. కొత్త భవనాల నిర్మాణాన్ని రికార్డు సమయంలో పూర్తి చేసిన ఇంజనీర్లు, కార్మికులు, అధికారులు, సిబ్బందిని కేంద్ర మంత్రి అభినందించారు. ఈ ఆధునిక సౌకర్యాలు జవాన్ల ఆత్మవిశ్వాసం, మనోధైర్యాన్ని మరింత పెంచి దేశ సేవకు కొత్త ఉత్సాహాన్ని అందిస్తాయని అన్నారు.

### 2017లో కలికిరి సీఆర్పీఎఫ్ కేంద్రం ఏర్పాటు

వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసే సిబ్బందికి యాంటీ టెర్రరిజం, కౌంటర్ ఇన్‌సర్జెన్సీ వంటి ప్రత్యేక నైపుణ్యాల్లో శిక్షణ అందించాలనే లక్ష్యంతో కలికిరిలో 2017 మే 11న సీఆర్పీఎఫ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 2018లో మౌలిక వసతుల అభివృద్ధి చేపట్టగా, 2019 నుంచి శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎఫ్ ఏడీజీ సౌత్ జోన్ రవిదీప్ సింగ్ సాహి, ఐజీ దినేష్ ప్రతాప్ ఉపాధ్యాయ్, బ్రిగేడియర్ అనుపమ్ శర్మ, డీఐజీ సుభాష్ చంద్రశర్మ, చీఫ్ ఇంజనీర్ సీఎన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

EDITOR and PUBLISHER and OWNED BY NEELI RAMASUBBAIAH, PUBLISHED AT #1/704, PARK STREET, NEAR OLD BUSTAND, JAMMALAMADUGU-516434,YSR KADAPADIST, A.PPRINTED AT VSAR PRINTERS, YSR KADAPA DIST, 516004. RNI NO : APTEL/25/A0108. Cell 90 59 58 58 98. Email : mahinewsindia@gmail.com, website : https//epaper.mahinewsindia.com